# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 30-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 187 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మోటార్లను తొలగించే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

➤ మిగతా 2వ పేజిలో..

## ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

➤ మిగతా 4వ పేజిలో..

# హైడ్రా పేరుతో అవినీతికి పాల్పడితే ఖబర్దార్

- డబ్బులు వసూలు చేస్తే తాట తీస్తామని సిఎం హెచ్చరిక
- విజిలెన్స్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు
- అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా నజర్



హైదరాబాద్,ఆగస్ట్29( ( నిజం చెపుతాం న్యూస్ )

హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. ఇదిలావుంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు స్వేచ్ఛ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో గజ గజ వణికిపోతున్నారు అక్రమణదారులు. ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రెటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది. అయితే, కూల్చివేతల సమయంలో కొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు. ఈ క్రమంలో హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైడ్రా డిసైడ్ అయినట్లు సమాచారం. మొదటి స్టేజ్‌లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఫిక్స్ అయ్యిందట హైడ్రా. అనంతరం బఫర్ జోన్లలో నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారుల వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండీ అసిసెంట్ ఎ÷–లానింగ్ ఆఫీసర్, గండిపేట సూపరింటెండెంట్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్, సర్వేయర్, నిజాంపేట ఎమ్మార్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.. ఇకపై ఇల్లీగల్ కన్ స్టక్షన్స్‌కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలకు సిద్ధం కావడంతో సంబంధిత శాఖ అధికారుల్లో దడ మొదలైంది.



## తండ్రి కెసిఆర్‌ను కలిసిన కవిత

- గుండెలకు హత్తుకున్న కెసిఆర్
- ఇద్దరిలోనూ భావోద్వేగ క్షణాలు

గజ్వేల్,ఆగస్ట్29(( నిజం చెపుతాం న్యూస్ )

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమెఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు. ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను గుండెలకు హత్తుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు భావోద్వేగానికి లోనయ్యారు.

అనంతరం ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంపాలవ్వడం, మరోవైపు కవిత అరెస్ట్, ఇంకోవైపు లోక్ సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. అయితే చాన్నాళ్ల తరువాత కేసీఆర్ ముఖంలో ఇవాళ ఉత్సాహం, సంతోషం కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కవితను అక్రమంగా నిర్బంధించారని చివరికి సత్యమే గెలిచిందని చెబుతున్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే జీవన్ రెడ్డి కవిత కాళ్లకు నమస్కారం చేయడం విమర్శలకు దారితీస్తుంది. కవిత ఇంట్లోకి ప్రవేశించే ముందు అక్కడే ఉన్న జీవన్ రెడ్డి ఆమెకు పాదాభివందనం చేశారు.

## ఎంపాక్ కిట్‌ను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



అమరావతి,ఆగస్ట్29((( నిజం చెపుతాం న్యూస్ )

:ఎంపాక్స్ (మంకీపాక్స్) వ్యాధి నిర్ధారణకు ఏపీ మెడ్‌టెక్ జోన్ అభివృద్ధి చేసిన ఆర్టీ–పీసీఆర్ కిట్ 'ఎర్బాఎండీఎక్స్'ను ఏపీ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మెడ్‌టెక్ తమ భాగస్వామి ట్రాన్సేషియా డయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి దీన్ని తయారు చేసింది. ఈ విషయాన్ని సీఎం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. మంకీపాక్స్ ఆర్టీ–పీసీఆర్ కిట్.. ప్రపంచవేదికపై 'మేక్‌ఇన్ ఏపీ' ఖ్యాతిని ఘనంగా చాటుతోందన్నారు. ఈ కిట్ తయారీ బృందాన్ని సీఎం అభినందించారు. కిట్‌లోని లయోఫయలైజ్డ్ కాంపోనెంట్స్ రవాణాకు అనుకూలంగా ఉన్నాయని, అంటువ్యాధుల్ని సమర్థంగా ఎదుర్కోవడంలో ప్రభుత్వ సన్నద్ధతను ఈ కిట్ చాటుతోందని పేర్కొన్నారు.

## ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

- త్వరలోనే వివరాలు బయట పెడతాం
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్29( నిజం చెపుతాం న్యూస్ )

ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తమవద్ద ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తామని అన్నారు. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకని ప్రశ్నించారు.

## అక్రమ కేసులు బనాయించి వేధించిన వారిపై చర్యలు

- ఎంతటి వారు ఉన్నా విడిచిపెట్టే ప్రసక్తి లేదు
- సినీ నటి కాదంబరి జత్వాని కేసుపై హోంమంత్రి స్పందన



అమరావతి,ఆగస్ట్29(( నిజం చెపుతాం న్యూస్ )

:అక్రమంగా కేసులు బనాయించి వేధించిన వారిపై చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత హెచ్చరించారు. ముంబయి సినీ నటి కాదంబరి జత్వాని కేసుపై ఆమె స్పందించారు. నటి కాదంబరి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కేసుపై విచారణ జరుగుతుందన్నారు. దర్యాప్తు కోసం ఓ మహిళా అధికారిని నియమించామని హోంమంత్రి అనిత తెలిపారు. ఓ అమ్మాయికి జరిగిన అన్యాయానికి న్యాయం చేస్తామన్నారు. కేసులో ఎంతటి వారున్నాచట్టపరంగా శిక్షిస్తామన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని హోంమంత్రి పేర్కొన్నారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసి సొంత పనులకు ఉపయోగించుకున్నారని తెలిపారు. ఎక్సైజ్ విభాగాన్ని పూర్తిగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. దిశా పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మార్చామని హోంమంత్రి పేర్కొన్నారు.సర్క్యూట్ హౌస్ లో వినాయక చవతి ఉత్సవాల అనుమతిపై సింగల్ విండో పోర్టల్‌ను హోంమంత్రి అనిత ప్రారంభించారు. వినాయకచతి ఉత్సవాలకు సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్ ద్వారా ఉత్సవాలకు అనుమతులు పొందవచ్చని తెలిపారు. రేపటి నుంచి యాప్ అందుబాటులోకి వస్తుందన్నారు. యాప్ లో ఉత్సవాలకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తే అన్ని విభాగాల అధికారులు పరిశీలించి అనుమతులు ఇస్తారని చెప్పారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటా రని, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. వినాయక చవితి ఉత్సవాల్లో భద్రత విషయంలో రాజీపడే సమస్య లేదని స్పష్టం చేశారు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుం డా ఉత్సవాలు చేసుకోవాలని హోంమంత్రి సూచించారు.

## కవిత బెయిల్ వ్యాఖ్యలపై దుమారం

- సిఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు
- సిఎం స్థాయి వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- ఓటుకునోటు కేసు సందర్భంగా ధర్మాసనం ఆగ్రహం

న్యూఢిల్లీ,ఆగస్ట్29( నిజం చెపుతాం న్యూస్ )

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కేసీఆర్, కేంద్రంలోని అధికార బీజేపీ మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బైఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయమూర్తులు తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తరపున వాదించిన లాయర్లు ప్రశ్నించారు. ముఖ్య మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు పట్ల గౌరవంతో ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సరికాదని కోర్ట్ వ్యాఖ్యానించింది. 'ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి కేసును బదిలీ చేయాలంటూ పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా?' అంటూ అడ్వకేట్లు ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూథ్రాలను న్యాయమూర్తులు ప్రశ్నించారు. మరోసారి ఇలా జరగదని వారు కోర్టుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు బహిరంగంగా ప్రచురితమయ్యాయని, పోలీసులు ఏదైనా చేస్తే వారిని వీధిలో కొడతారేమో అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. ' ఆయన ఏమన్నారో మీరు చదివారా. ఒకసారి చదవండి. ఒక ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అనుమానాలు కలగజేస్తాయి' అని జస్టిస్ గవాయి అన్నా రు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రకట నలు చేయాలా?. రాజకీయ నాయకులు, న్యాయవ్యవస్థ మధ్య పరస్పర గౌరవం ఉండాలి. రాజకీయ కారణాలతో మేము ఆదేశాలు జారీ చేశామని ఏ వ్యక్తయినా ఎలా చెప్పగలరు?. మీరు మమ్మల్ని గౌరవించనంత మాత్రాన మేము మీ కేసు విచారణను వేరే చోటికి బదిలీ చేస్తామా. ఇది దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం.

## బోనాల పండుగ వేడుకలు..శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బోనం సమర్పణ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ ప్రాంతంలో జరిగిన బోనాల పండుగ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రార్థనలు చేశారు. ఆడపడచులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు. పండుగ సంబరాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, పూజలు చేశారు.

## హైదరాబాదులో దశదిన కర్మ కార్యక్రమంలో ప్రముఖులు హాజరు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్)

హైదరాబాదు నగరంలోని బి.ఎన్. రెడ్డి నగర్, విజ్ఞానపురి టీచర్స్ కాలనీలోని మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ నాయకుడు చిరుమామిళ్ల వేణుగోపాలరావు తల్లి, కీ.శే. చిరుమామిళ్ల విజయలక్ష్మి దశదిన కర్మ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, మృతురాలి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, తడకమళ్ళ పిఎసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, ఐల వెంకన్న, నాగభూషణం, ఎండి సలీం, పేలప్రోలు హరిబాబు, అంబడి సైదిరెడ్డి, పుట్టా నరేందర్ రెడ్డి, పాదూరి శేఖర్ రెడ్డి, కపిల్ శ్రీనివాస్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వీరు పాల్గొనడం ద్వారా చిరుమామిళ్ల కుటుంబానికి తమ అండగా ఉంటున్నారని, వారి తల్లి గారి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారని పలువురు పేర్కొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 29,(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన గుర్రం తంబాద్రి కూతురు వనిత,రవి ల వివాహ రిసెప్షన్ నారాయణపురం స్థానిక జైహింద్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొన్రెడ్డి నరసింహ్మ,సింగం కృష్ణ,మిర్యాల రాజరత్నం,గుర్రం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## భాషా పరిరక్షణ అందరి బాధ్యత



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్).

భాష కేవలం మాట్లాడడానికే పరిమితం కాదని, అది సంస్కృతీ సంప్రదాయాల వారధి అని దానిని పరిరక్షించినపుడే మన వారసత్వపు విలువలు కొనసాగుతాయని, కనుక భాషా పరిరక్షణ కొరకు అందరు నిబద్ధులై ఉండాలని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి పిలుపునిచ్చారు. కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్య0లో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని నిర్వహి%శీ%పబడిన తెలుగుభాషా దినోత్సవానికి అధ్యక్షత వహించిన ఆయన గిడుగు చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ తెలుగు భాషపట్ల తెలుగు వారికే చిన్న చూపు ఉందని, అది మన వారసత్వ సంప్రదాయానికి, సంస్కృతికి గొడ్డలిపెట్టు లాంటిదని, పరభాషా వ్యామోహాన్ని వదిలిపెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమ0లో సీనియర్ అధ్యాపకులు వెంకట రమణ, నాక్ సమన్వయకర్త నాగరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.జాతీయ క్రీడల దినోత్సవం: హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని కళాశాల లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డి ధ్యాన్ చంద్ చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించి, అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమ0లో క్రీడా శాఖ ఇంచార్జ్ డా. పి. రవీందర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని విద్యార్థులు క్రీడలలో నైపుణ్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

## ఏపీ సీఎంను కలిసిన టిడిపి నాయకులు



వలిగొండ ఆగస్టు 29 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పబ్బు వెంకటేశం గౌడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్, రాఘవ్, మీసాల బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక సహాయం అందజేసిన కంచి రాములు



వలిగొండ ఆగస్టు 29 (నిజం చెపుతాం)

మండలంలోని పులిగిల్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గట్టికొప్పుల వెంకమ్మ బుధవారం మృతి చెందడం జరిగింది. మృతురాలు కుటుంబానికి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, పాశం స్వామి, పర్వతం రాజు, బుగ్గ శ్రీనివాస్, కళ్ళెం జంగారెడ్డి, బండారు మై, బుగ్గ రవి, ఈదుల అంజయ్య, వడ్లకొండ లాలయ్య, వడ్డేమాన్ శ్రీనివాస్, వడ్డేమాన్ మధు, వడ్డేమాన్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగ



మునుగోడు ఆగస్టు 29 (నిజం చెబుతాం): మునుగోడు మండల కేంద్రంలోని ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా బోనం ఎత్తుకొని మునుగోడు ప్రజలకు శుభ్కాంక్షలు తెలిపిన మునుగోడు తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్‌దంపతులు అమ్మవారికి బోనం సమర్పించారు అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు పెద్ద చంద్రమౌళి, బొడ్డు నాగరాజుగౌడ్, పాలకూరి పరమేష్, మాధగోని కిరణ్, పాలకూర లక్ష్మయ్య, మాధగోని వెంకన్న, నేలపట్ల వెంకన్న, ముగుదాల నరసింహ తదితరులు పాల్గొన్నారు..

## పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



రాజాపేట, ఆగస్టు 29(నిజంచెపుతాం)

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన సుంకే సునిత, నరసింహులు కుమార్తె రష్మిత నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీర్పేట్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కుటుంబ సమేతంగా హాజరై,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు మరియు కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి శ్రీనివాస్, రామచంద్రపూర్ మాజీ సర్పంచ్ సుంకె లక్ష్మీ కనకయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరా శ్రీరాములు, గౌరాయపల్లి మాజీ సర్పంచ్ సిరికొండ సత్యనారాయణ, రాజపేట యువజన కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్, జనగామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిడ్డిగా రమేష్, ఏనుగుల ఓజాలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కుర్మేడు ముత్యాలమ్మ తల్లి బోనాలు



చింతపల్లి ఆగస్టు 29 నిజం చెపుతాం.

మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్భంగా కుర్మేడు గ్రామంలో అంగరంగ వైభవంగా శివసతులతో కుర్మేడ్ ముత్యాలమ్మ తల్లికి బోనాలు తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,తాజా ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచ్ నాదిరి రమేష్,కుర్మేటి బజారు,గౌని జంగయ్య,బుర్రి కృష్ణయ్య,కుర్మేటి రామకృష్ణ,బుర్రి యాదయ్య,కుర్మేటి అభిలాష్,గజ్జ అనిల్,గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోటార్లను తొలగించే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి..
- చౌటుప్పల్ ఆర్డీవోకు సిపిఎం వినతి పత్రం అందజేత



వలిగొండ ఆగస్టు 29 (నిజం చెపుతాం)

ధర్మారెడ్డిపల్లి, పిలాయపల్లి కాలువల వెంట రైతులు వేసిన మోటార్లు, విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ వలిగొండ మండల పరిధిలోని సంగెం, వర్కట్ పల్లి, గోకారం, పొద్దుటూర్, ఎదుళ్ల గూడం గ్రామాలకు చెందిన చిన్న, సన్నకారు, పేద రైతులు ధర్మారెడ్డిపల్లి కాలువ ద్వారా ప్రభుత్వం నుండి విద్యుత్ అనుమతులు పొంది మోటార్లను బిగించి వ్యవసాయం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల ఈ విషయంపై తెలంగాణ హైకోర్టు జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కి ధర్మారెడ్డిపల్లి, పిల్లాయపల్లి కాలువల వెంట ఉండబడిన మోటార్లను, విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని ఉత్తర్వులు జారీ చేయడం సరికాదన్నారు. వీటి ద్వారా జీవనాన్ని పొందుతున్న అనేకమంది పేద, చిన్న, సన్నకారు రైతుల జీవనోపాధిని దెబ్బతీయటమేనని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలవల్ల అనేకమంది రైతులు తమ ఉపాధిని కోల్పోయి తమ కుటుంబాలతో రోడ్డున పడే అవకాశాలు కల్పించడమేనని పొట్ట దశలో ఉన్న వరి పంట పూర్తిగా దెబ్బతిని ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకునే విధంగా తక్షణ చర్యలు తీసుకొని పేద, చిన్న సన్నకారు రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కవిడే సురేష్, నాయకులు గూడూరు చిన్న బుచ్చిరెడ్డి, తూర్పునూరి శంకరయ్య, మంగ బాలయ్య, గుండు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**తెరట్పల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ**



రిపోర్టర్ కృష్ణ,తెరట్పల్లి,ఆగస్టు 29 (నిజంచెపుతాం):గట్టుప్పల్ మండలం,తెరట్పల్లి గ్రామానికి చెందిన గొట్టిముక్కల లాలయ్య,కోర నారయ్య కాంగ్రెస్ కార్యకర్తలు ఇద్దరు అకస్మార్తు గా మరణించడం జరిగింది. రెండు కుటుంబాలకు వీరమల్ల యాదయ్య,కుమారుడు తెరట్పల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్,ఒక్కొక్కరికి 5000,ఐదు వేల రూపాయల నగదు మరియు 50 యాభై కిలోల బియ్యం తేరెట్పల్లి కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి ప్రిన్సిపల్ జయ భార్గవి




ఆలేరు ఆగస్టు 29 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జేఎంజే పాఠశాలలో గిడుగు వెంకట రాంమూర్తి మరియు భారత హాకీ మాంత్రికుడు మేజర్ ద్యాన్ చంద్ జయంతి లను పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు భాషా గొప్పతనాన్ని గూర్చి చిన్నారులు ప్రసంగము మరియు సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాషా సంప్రదాయం,సంస్కృతి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు తెలుగు కవితలు,పాటలు,నాట్యాలను ప్రదర్శించినందుకు అభినందించారు.క్రీడల యొక్క గొప్పతనాన్ని వర్ణిస్తూ క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని,ప్రతిదినం వ్యాయామం చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి చిత్రపటానికి ఘన నివాళులు - నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణము రెడ్డికాలనీ కి చెందిన చిరుమామిళ్ల వేణు తల్లి అయిన చిరుమామిళ్ల విజయలక్ష్మి ఇటీవలే పరమపదించారు. కాగా ఈ రోజు వారు దశదీన కర్మ హైదరాబాద్ లో వారి స్వగృహము నందు నిర్వహించారు.

విజయలక్ష్మి గారి దశదీనకర్మకు మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై వారి చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించారువారి వెంట ఉద్యమ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ రైతు బంధు జిల్లా కమిటీ మెంబర్ చౌగాని బిక్షం గౌడ్, పరిమి రామవతారం, కట్కురి శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## పులుకూరి వెంకటేశ్వర్లు గారు మరియు పులుకూరి సైదమ్మ గారి చిత్రపటాలకు ఘన నివాళులుబినల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి గ్రామాలకు చెందిన పులుకూరి వెంకటేశ్వర్లు మరియు పులుకూరి సైదమ్మ ఇటీవలే స్వర్గస్తులయినారు. కాగా ఈ రోజు వారి పెద్దకర్మ కార్యక్రమాలు అడవిదేవులపల్లిలో నిర్వహించారు. ఈ పెద్దకర్మలకు మిర్యాలగూడ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై మల్లా రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారువారి వెంట మాజీ ఏఎంసీ డైరెక్టర్లు బండి వెంకటేశ్వర్లు, పోలు నాగార్జున, తీరంశెట్టి కోటేశ్వర రావు, కొనకంచి సత్యనారాయణ, కేశబోయిన కొండలు, సింగన్న, గోపాల కృష్ణ, గుండా సీతారామయ్య, పకీర, పుల్ల రావు, పున్నా రావు, అక్కయ్య, చిన్నా మరియు వారి కుటుంబ సభ్యులు , తదితరులు ఉన్నారు..

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభించారు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్)

దామరచర్ల మండల కేంద్రంలో రాయికింది శ్రీనివాస్ కొత్తగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ షాప్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, షాపు దినదిన అభివృద్ధి చెంది మంచి ఎదగాలని ఆకాంక్షించారు. శంకర్ నాయక్ కూడా ఇదే విధంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వంగాల మల్లా రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు -నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ ప్రవర్తనది ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణ 25 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మరియు అభ్యాస విద్యాసంస్థల ఛైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి గారి తండ్రి అయిన వంగాల మల్లా రెడ్డి గారు ఇటీవలే వృద్ధాప్యంలో స్వర్గస్తులయినారు.. కాగా ఈ రోజు వారి పెద్ద కర్మ వారి స్వస్థలం అయిన మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామములో నిర్వహించారు.. వంగాల మల్లా రెడ్డి గారి పెద్దకర్మకు మిర్యాలగూడ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై మల్లా రెడ్డి గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు

వారి వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొల శ్రీధర్ రెడ్డి, కర్ర శ్రీనివాస రెడ్డి, తీరంశెట్టి కోటేశ్వర రావు, దేశగాని శ్రీను, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ జానీ మరియు మల్లా రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు..

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



ఆలేరు ఆగస్టు 29 (నిజం చెపుతాం)

భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చాంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నాడు జాతీయ క్రీడా దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయ భారీ ర్యాలీ గా వెళ్తూ క్రీడాస్థలాలే సమానతకు నిలయాలు,జాతీయ క్రీడా దినోత్సవం వర్ధిల్లాలి,ధ్యాన్చంద్ అమరహే అంటూ నినాదాలతో హొరెత్తించారు. క్రీడల ఉపాధ్యాయుడు పూల నాగయ్య విద్యార్థులకు వారి గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల,ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య,ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్,రావుల సత్యనారాయణరెడ్డి, పశువులేటి నరేంద్ర స్వామి,జిట్టా బోయినసైదులు,రెడ్డిపల్లి సైదులు,పంగ మెగా రాజు,రాధిక తదితరుల పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బంది కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన... తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్...ఎరుకల వెంకటేష్ గౌడ్....



తుర్కపల్లి, ఆగష్ట 29(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ ఎలక్ట్రీషియన్ దేవరుప్పల కిష్టయ్య గత 3 రోజుల క్రితం హఠాన్మరణం చెందాగా అట్టి నిరుపేద కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు దత్తాయిపల్లి మాజి ఉపసర్పంచ్ ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని గురువారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరుప్పల బాలయ్య, దేవరుప్పల ఎల్లయ్య,గుంటి గంగయ్య, గ్రామ పంచాయితీ కారొబార్ ఎరుకల స్వామి గౌడ్, గ్రామ పంచాయితీ సిబ్బంది పోతరాజు కిష్టయ్య,నల్ల కరుణాకర్ మరియు మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాంపల్లి పీహెచ్సీలో పోషకాహార లోపంకు గురైన పిల్లలకి వైద్య పరీక్షలు





మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజ్రత్,డాక్టర్ తరుణ్

రిపోర్టర్ కృష్ణ,నాంపల్లి,ఆగస్టు 29,(నిజంచెపుతాం):నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషకాహారం లోపంకి గురైన పిల్లలకి వైద్య పరీక్షలు చేసి శ్యామ్,మామ్ పిల్లలని గుర్తించి వాళ్లకి సరైన పోషకాహారం అందించేలా తల్లిదండ్రులను కోరారు. దీనిలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ శ్యామ్,మామ్ పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని అంగన్వాడీ కేంద్ర టీచర్లని,వాళ్ళ తల్లిదండ్రులని కోరడం జరిగింది. ఈ రోజు 36 మంది పిల్లలకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,అంగన్వాడీ సూపర్వైజర్లు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా కోవిదుడు గిడుగు రామ్మూర్తి జన్మదినోత్సవం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 29 (నిజం చెపుతాం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర భారతి హై స్కూల్ లో తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, దాశరాజు జయరాజు మాట్లాడుతూ, "దేశభాషలందు తెలుగు లెస్స" అని ప్రపంచానికి చాటి చెప్పిన గిడుగు రామ్మూర్తి గొప్పతనం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలలో చిన్నప్పటి నుండే తెలుగు భాష పట్ల గౌరవాన్ని పెంపొందించాలని, అలాగే వారికి తెలుగు నేర్పడంలో క్రమశిక్షణ కల్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు ఎం. వెంకటరెడ్డి, రవికుమార్, స్వరాజ్యం, భార్గవి, విజయలక్ష్మి, లలిత, సునీత, అనిత, సుమతి, శిరోమణి, ఆసిఫ్ పాల్గొన్నారు

## ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్

సూర్యాపేట ఆగస్టు 29 నిజం చెపుతా%శీ% న్యూస్

ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్ సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్ పోటీలు అండర్ 9, 11, 15 బాల, బాలికల కు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో సెలక్షన్ అయిన వారిని హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్కుమార్ కార్యదర్శి, చరవాణినెం. 9394753343సంప్రదించాలని తెలిపారు.

## తెలుగు భాష ఘనకీర్తి అజరామరం




ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు

లి

సూర్యాపేట ఆగస్టు 29 నిజం చెపుతా%శీ% న్యూస్

తెలుగు భాషా దినోత్సవమును పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్ యందు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మనం వికాస వేదిక అధ్యక్షులు ,సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్,గౌరవ అతిథులుగా సామాజిక వేత్త,విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్,విశ్రాంత ఉపాధ్యాయులు నాగవెల్లి కుమారస్వామి పాల్గొన్నారు ముందుగా గిడుగు రామ్మూర్తి గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వలన గావించారుఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ భాషలన్నిటిలో తెలుగు భాష మధురమైనదని,సుసంపన్నమైనదని అలాంటి భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారుఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాడిన శతక పద్యాలు, కవితలు, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి...

## కెఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల పుట్టినరోజు వేడుక



కోదాడ, ఆగస్టు 29 (నిజం చెపుతాం)

కెఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల వ్యవస్థాపక దినోత్సవానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ చందా అప్పారావు ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ తెలుగు అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు హాజరై కళాశాలను,విద్యార్థులను గురించి మాట్లాడారు. విద్యార్థులు మంచి పుస్తకాలను చదివే అలవాటును కలిగి ఉండాలని సూచించారు జీవితపు విలువలు తెలుసుకొని ఆకాశమంత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ చందా అప్పారావు మాట్లాడుతూ కెఆర్ఆర్ కళాశాలలో చదువుకున్న నలుగురికి ఇదే కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసే ఎంతో అరుదైన అవకాశాన్ని కల్పించిన ఘనత కెఆర్ఆర్ కళాశాలకు దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా నాకు విద్య నేర్పి ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రోత్సహించిన మన గురువులందరినీ పేరుపేరునా కొనియాడా. ఈ సందర్భంగా 56 వసంతాల ఘన కీర్తి కలిగిన కళాశాల ఏర్పాటుకు భూమిని ఇచ్చిన కొండపల్లి రాఘవమ్మ రంగారావు చిత్రపటాలకు ముఖ్య అతిథి శ్రీరామ కవచం వెంకటేశ్వరుని పూలమాలతో సత్కరించారు. జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చందు జయంతిని జరిపినారు. తెలుగు భాషా దినోత్సవం "సందర్భంగా "తెలుగు మన వెలుగు" అని ప్రజల భాషకు పట్టం కట్టిన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిటైర్డ్ గ్రంథపాలకులు శర్మ,ఎయిర్ ఫోర్స్ అధికారి కనకారావు,కళాశాల అధ్యాపకులు సైదులు,సత్యవాణి,శ్రీదేవి,డా, నిర్మలకుమారి,వివిరెడ్డి,ఫ్రాన్సిస్,రాజు,రఫీ,సైదులు,అధ్యావకేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ ఫ్యామిలీ స్కూల్ నందు తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



కోదాడ, ఆగస్టు 29 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని హెూలీ ఫ్యామిలీ స్కూల్ నందు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి మరియు తెలుగు భాషా దినోత్సవం వేడుకలు అలాగే హాకీ క్రీడాకారు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సువర్ణ బాబు విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనాన్ని మరియు క్రీడల యొక్క గొప్పతనాన్ని గురించి వివరించారు. కరస్పాండెంట్ ఆర్. సువర్ణ బాబు, ప్రిన్సిపల్ డి. సైదులు యాదవ్, డైరెక్టర్లు జి. నందకిషోర్, సిహెచ్ కొండలు, కె. చంద్రశేఖర్, మరియు విద్యార్థి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు



చౌటుప్పల్,ఆగస్టు29 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు 14 వ వార్డులో ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు-సంధ్య దంపతులు గురువారం అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం దంపతులు,కౌన్సిలర్లు సంధగల్ల విజయ సతీష్,దండ హిమబిందు అరుణ్ కుమార్,బొడిగె బాలక్రిష్ణ,కామిశెట్టి శైలజ భాస్కర్ మరియు తొర్పునూరి లింగస్వామి,ఉష్కాగుల నాగరాజు,వీరమల్ల యాదయ్య,చిలువేరు కృష్ణ,మునుకుంట్ల సత్యనారాయణ, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

తెల్ల రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలి

–సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు




పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 29 నిజం చెపుతాం:

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలని, తెల్ల రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ పోందలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకు ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చిన్నపంగి నరసయ్య, మండల కార్యదర్శి రుణపంగ కృష్ణ, మండల కమిటీ సభ్యులు నెమ్మాది లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, లక్కపాక ముత్తయ్య, జిల్లా నాయకులు కోడి ఎల్లయ్య, అంజిమల్ల సైదులు, మండల నాయకులు ఉపేందర్, రామలింగయ్య, పుల్లయ్య, వెంకన్న, సోమలు, శ్రీరాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.....




సూర్యాపేట ఆగస్టు 29 నిజం చెపుతా%శీ% న్యూస్

కొత్తపల్లి శివకుమార్ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి

ప్రభుత్వ హాస్పిటల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ ముందు నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని అన్నారు మాసులైన్ పార్టీ నాయకులు ఈరోజు హాస్పిటల్ ను సందర్శించి అక్కడున్న సమస్యలను పేషంట్లను , హాస్పిటల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు హాస్పిటల్ లో మందుల కొరత ఉన్నదని అదేవిధంగా కిడ్నీ ,గ్యాస్ట్రో ,గుండె న్యూరో డాక్టర్లు లేరని దీనితోపాటు ఎమ్మారై స్కాన్ సౌకర్యం టు డి ఈసిఓ సౌకర్యం లేదని వివిధ పరీక్షలకు కావలసిన ఎక్విప్మెంట్స్ లేక అసంపూర్తిగా ఉన్నదని అదేవిధంగా అన్ని రకాల మందులు లేక డాక్టర్లు బయటికి రాస్తున్నారని అన్నారు. ఇక్కడికి వచ్చే పేషెంట్ లందరూ పేదలని వీరికి బయట మందులు కొనే ఆర్థిక స్తోమత లేదని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి హాస్పిటల్ కి కావాల్సిన వైద్య సిబ్బందిని నియమించి వైద్య పరికరాలను సమకూర్చి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. అదేవిధంగా బయట ప్రైవేట్ హాస్పిటల్స్ పెట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందించని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి హాస్పటల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న గూడెం నరసన్న,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ ఉపాధ్యక్షురాలు సురం రేణుక మాస్ లైన్ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం మాస్ లైన్ డివిజన్ నాయకులు రామోజీ ,వాజిద్ పి డి ఎస్ యు నాయకులు బన్నీ ,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు పద్మ, రమణ, కల్పన, శ్రీరామ్, పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలు మీద శ్రద్ధ పెట్టాలి....




విద్యార్థులు పాఠశాల తర్వాత మైదానం బాట పట్టాలి....

క్రీడ లు ద్వారానే ప్రపంచ స్థాయి గుర్తింపు....

సూర్యాపేట్ ఆగస్టు 29 నిజం చెపుతా%శీ% న్యూస్

జిల్లా కలెక్టర్తేజస్ నంద్ లాల్ పవార్

విద్యార్థులు చదువుకి మాత్రమే పరిమితం కాకుండా క్రీడలు మీద కూడా శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం(మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు )సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలిసి ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా సంబరాలు కార్యక్రమాన్ని ధ్యాన్ చంద్ ఫొటో కి పూలమాల వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నుండి రాగానే మైదానం బాట పట్టాలని, ఆటలతో శారీరకంగా , మానసికంగా ధ్రుడత్వం పొందవచ్చని కలెక్టర్ అన్నారు.క్రీడలు ద్వారానే దేశం సత్తా ప్రపంచానికి తెలియజేయవచ్చని ,క్రీడలలో ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో విజేతలుగా రానిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కానీ ప్రస్తుతం ఎవరు క్రీడలపై ఆసక్తి చూపటం లేదని, తల్లిదండ్రులు పాఠశాల స్థాయి లోనే తమ పిల్లల్ని సెలవు దినాలలో వారికి నచ్చిన క్రీడలలో ప్రావీణ్యం పొందేలాగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జి. రామచంద్రరావు,డి.ఈ.ఓ. ఆశోక్,సంక్షేమ అధికారులు శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి,టి.యన్.జి.ఓ. కార్యదర్శి శ్యామ్,పి.ఈ. టి. లు,కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటిషరతులు లేకుండా నిర్దిష్ట గడువులోగా రుణమాఫీ పూర్తి చేయలి.




తెల్ల రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలి.

సూర్యాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి

సూర్యాపేట్ ఆగస్ట్ 29 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలం లో చేస్తామని ఎన్నికల సందర్భంగాకాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారం ఎలాంటి షరుతుల లేకుండా నిర్దిష్ట గడువులోగా రుణమాఫీ పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేటమండల, పట్టణకమిటీల ఆధ్వర్యంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతుల తో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ పోందలేని పరిస్థితి నెలకొంది అన్నారు. రుణమాఫీ అమలులో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకు ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకనబోయిన శేఖర్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు నారాయణ వీరారెడ్డి, నాగిరెడ్డిశేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, రెడ్డి మోహన్ రెడ్డి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్,నల్ల మేకల అంజయ్య, కే.లింగయ్య, జి.పుల్లయ్య, కోడి ఎల్లయ్య, కొల్లూరి బాబుతదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 29 నిజం చెపుతాం:

మండలం లో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పెన్ పహాడ్ ఎస్సై పెరిక రవీందర్ అనాజిపురం మోడల్ పాఠశాల, కళాశాల లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థినీ విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం జరిగినది. ఎస్సై పెరిక రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఈ కార్యక్రమం నందు మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్. కె సలీం,మరియు అమర్ కుమార్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ బాలకృష్ణ,శ్రీనివాస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.లి

## షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంక రెడ్డి

హుజూర్నగర్ ఆగస్టు 29 (నిజం చెబుతాం)

రైతులకు ఎటువంటి షరతులు లేకుండా 2, లక్షల రుణమాఫీ చేయాలని హుజూర్నగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం 2 లక్షల రుణమాఫీ తో పాటు రైతు భరోసాను అమలు చేయాలని కోరుతూ సీనియర్ అసిస్టెంట్ మట్టయ్య కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు ప్రభుత్వం ఇప్పటివరకు 70 శాతం మంది రైతులకే రుణమాఫీ అయిందన్నారు. మిగిలిన రైతులు రుణమాఫీ కోసం రైతులు బ్యాంకులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు అనేక జిల్లాల్లో ఆధార్ రేషన్ కార్డును గమనంలోకి తీసుకుని రుణమాఫీ చేసినట్టు మంత్రులు ప్రకటించారని గుర్తు చేశారు అయితే కొన్ని ప్రాంతాలలో ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయలేదని తెలిపారు అనేక ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిందని గుర్తు చేశారు రైతుల్లో పెరుగుతున్న అశాంతిని నివారించేందుకు తక్షణమే రుణమాఫీ పథకాన్ని రైతులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు రేషన్ కార్డులు ఆధార్ కార్డులను పరిగణంలోకి తీసుకోరాదని రుణమాఫీ జరిగిన వారికి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ కొమ్మ యోన రేపాకుల మురళి జక్కుల వెంకటేశ్వర్లు చిన్న వీరమల్లు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి పాశం వెంకటనారాయణ సేలం సాంబయ్య రేపాకుల వీరస్వామి మాదూరి నరసింహ చారి షేక్ సైదా షేక్ ఖాసిం చింతకాయల సీతయ్య భానోత్ వెంకటేష్ నాయక్ పంగ ఎంకటి ఫంగ కృష్ణ ఇంటి తిరపయ్య గుంజ లక్ష్మయ్య బి రవి కాసాని వీరస్వామి మీసాల వీరబాబు అబ్బురం చంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీలో సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి పున్న నాగిని .

నేరేడుచర్ల 29( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల గ్రామంలో ప్రాథమిక వైద్య కేంద్రం నుండి స్థానిక ఉత్తం పద్మావతి నగర్ లోని గుడిసెలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల వద్దకు డాక్టర్ నాగిని ఆధ్వర్యంలో గురువారం రోజు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో హెల్త్ అసిస్టెంట్ నరసయ్య ఏఎన్ఎం రేణుక ఆశ వర్కర్లు తులసి రజిత తదితరులు ఇట్టి ఉత్తమ్ పద్మావతి నగర్ గుడిసెల దగ్గరకు వచ్చి ఇక్కడ సీజనల్ వ్యాధుల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఎదైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అట్టి వారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలి డాక్టర్ నాగిని తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ హుజూర్నగర్ కన్వీనర్ వాస పల్లయ్య టి యు సి ఐ (ఐ ఎఫ్ టి యు) ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ , (పి వై ఎల్ ) ప్రగతిశీల యువజన సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు వాస కరుణాకర్ పి డి ఎస్ యు నియోజకవర్గ కన్వీనర్ వినయ్, మరియమ్మ సత్తెమ్మ మాలాంబి ఫాతిమా మల్లేశ్వరి వెంకటేశ్వర్లు ఖాసిం విజయ్ అనురాధ సైదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఫార్మసీ విద్యార్థి మృతి

సూర్యాపేట జిల్లా ఆగస్టు 29 నిజం చెపుతా%శీ% న్యూస్

గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం గురువారం నాలుగున్నరకు చోటుచేసుకుంది. మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో లారీ బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బిఫార్మసీ విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని హాస్పిటల్ కు తరలించారు. పూర్తి వివరాలు తెలుసుకుంటున్నారు

## రెండు లక్షల రుణమాఫీ రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా అమలు చేయాలి




తహసిల్దార్ సైదులు గౌడ్ కి వినతి పత్రం అందించిన.

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పారేపల్లి శేఖర్ రావు.

నేరేడు చర్ల 29(నిజం చెపుతాం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన వాగ్ధానమైన రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ వర్తించే విధంగా రైతు రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం నేరేడుచర్ల తాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ,తాశీల్దార్ సైదులు గౌడ్ కు మెమోరాండం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి డిసెంబర్ 2023 వరకు రుణాలు తీసుకున్న రైతులందరికీ , బ్యాంకుల్లో సమస్యలు ఉండి రుణమాఫీ కాలేని రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని రైతులకు పెట్టుబడి సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కుంకు తిరుపతయ్య నీలా రామ్మూర్తి మచ్చ సోమయ్య అలవాల శ్రీధర్ ఎడ్ల సైదులు మిర్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో షీ టీమ్స్ కార్యాలయం ప్రారంభోత్సవం



**కోదాడఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ. సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్-**

**మహిళల పై అగత్యాలకు పాల్పడితే కటినంగా శిక్షించాలి-**

**ఈవ్ టీజింగ్ ను అరికట్టడానికి షీటీమ్స్ బాగా పని చేయాలి -**

**కోదాడ శాసనసభ్యులు నలమాద పద్మావతి రెడ్డి-**

**మహిళలకు పూర్తి రక్షణ కల్పించడమే లక్ష్యం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ -కోదాడ, ఆగస్టు 29 (నిజం చెపుతాం)**

కోదాడ పట్టణంలో కోదాడ సబ్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కోదాడ పట్టణంలో మహిళల కు భద్రత కల్పించడం లో భాగంగా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని పోలీసు శాఖకు అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు. మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్ ను సమర్థవంతంగా అణచివేయాలని మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరారు. ఇంట్లో పని చేసే చోట కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో ఏదోరకంగా ఆడవారికి అవమానం జరుగుతూనే ఉన్నది దాడులు జరుగుతూనే ఉన్నవి అని అలాంటి సంస్కృతి మారాలని ఒక మహిళగా అవేదన వ్యక్తం చేశారు.

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీటీమ్స్ పని చేస్తున్నాయని మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాము. పూర్తి స్థాయి రక్షణ కల్పించడం పోలీసు లక్ష్యం అన్నారు. షీటీమ్స్ సిబ్బంది కళాశాలలు కాలనీల్లో మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు, పిర్యాదు చేయడానికి 8712686056 కు ఫోన్ చేయవచ్చు అలాగే డయల్ 100 కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అన్నారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మునిస్పల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వ్యవసాయ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి, కోదాడ డి. ఎస్పీ శ్రీధర్ రెడ్డి, సిఐ లు రజిత రెడ్డి, టి. రాము, చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్సై లు, షీ టీమ్స్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## లక్ష్మీ తండాలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి,కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



సూర్యాపేట ఆగస్టు 29 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట: మండల పరిధిలోని లక్ష్మీ తండాలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి,కోట మైసమ్మ నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా పురోహితుల వేదమంత్రోచ్చరణాల మధ్య యాగ శాల, హెూమం,భోగ్ భండారు, నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాట, భజన బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జి,జగదీష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. తండావాసులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కల్గి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి విగ్రహ దాత లునావత్ మోహన్ సింగ్, సైదమ్మ నాయక్,కోట మైసమ్మ గుడి, గణపతి,ఒంటె వాహనం,బలి పీఠం, దాత లునావత్ విష్ణు నాయక్, గుడి నిర్మాణానికి సహకరించిన వారు జాటోతు సురేష్ నాయక్, అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ లునావత్ వెంకన్న, లునావత్ రామ్ కుమార్, వినోద్, సాయి కిరణ్, జాటోతు బాబ్జి నాయక్, జాటోతు భీమ నాయక్, పాండు, గణేష్, పూల్ సింగ్, పవన్, నాగు నాయక్, లునావత్ రవి కుమార్, నందనాయక్, వెంకన్న,రవి, మాతృనాయక్, జాటోత్ రవి, చంద్రు, తదితరులు పాల్గొన్నారు

## ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి..



సూర్యాపేట జిల్లా ఆగస్టు 29 నిజం చెపుతాం న్యూస్

తారీఖున వెలిదండ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 31 న జరుగు ప్రదర్శన మరియు బహిరంగ సభను జయప్రదం చేయాలని అలాగే సెప్టెంబర్ ఒకటి రెండు తారీకులలో జరుగు ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని కోరారు నిత్యం మహిళలపై జరుగుతున్న అకృత్యాలను వ్యతిరేకించాలని మొన్న జరిగిన కలకత్తాలో డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్యను ఖండించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వల్లపు దాసు సంతోష గ్రామ కమిటీ సభ్యులు సువార్త లక్ష్మి రేణుక మల్లమ్మ వెంకటమ్మ నరసమ్మ నాంచారమ్మ వేల్పుల చుక్కమ్మ పోటు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## అబుదాబిలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ సబ్మిట్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఏకం చేయుటకు సెప్టెంబర్ 15న దుబాయిలోని అబుదాబిలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ సబ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్ కౌటికే విటల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియాలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభకు 20 రాష్ట్రాలలో విభాగాలు ఉన్నాయని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి సమాజ సేవలో సేవలందిస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 55 దేశాలలో విభాగాలు పనిచేస్తున్నాయని ఆర్యవైశ్యులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున మహాసభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 20 దేశాల నుండి ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని ఎన్నో తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో భారతదేశం అవునత్యాన్ని చాటి చెప్పే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, బిజినెస్ మీట్ తో పాటు వివాహ పరిచయ వేదికను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక శాఖ మంత్రి టీజీ భరత్ తో పాటు సినీ ప్రముఖులు, సెలబ్రిటీస్ పాల్గొనట్లు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్యవైశ్యులందరూ ఒకే చోట కలుసుకొనే అవకాశాన్ని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కల్పిస్తున్నందున ఇట్టి అవకాశాన్ని ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మగ్గం వర్క్ షాపులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్



సూర్యాపేట ఆగస్ట్ 29 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో జీడి కవిత నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ బోటిక్ మగ్గం వర్క్ష షాపును రిబ్బన్ కట్తో ప్రారంభించిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బత్తుల రమేష్ ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోరాణించాలి..ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



ఆదోని ఆగస్టు 29 (నిజంచెబుతాం)విద్యార్థిని విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కోరారు

గురువారం ఆదోని మున్సిపల్ మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవం హాకీ మాంత్రికుడు శ్రీ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా రోజుకు రెండు గంటలసేపు ఆటలు ఆడడం వల్ల మనిషికి ఆరోగ్యం మరియు ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు యువత క్రీడల్లో రాణించడానికి ఏ సహాయం కావాలన్నా నేను చేస్తానని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం జరిగిన ర్యాలీ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్ బోయ శాంత, క్రీడాకారుల సంఘం అధ్యక్షులు విట్టా రమేష్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ , టీడీపీ ఎక్స్ అసెంబ్లీ ఇంచార్జ్ జి క్రిష్ణమ్మ పిఈటీ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలి.



విద్యార్థుల క్రీడల్లో రాణించినప్పుడే గుర్తింపు

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్లి

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 29 నిజం చెపుతాం

పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతీ దేవి స్మారకార్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు..ఈ కార్యక్రమంలో దాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఎస్జీఎఫ్ మండల కన్వీనర్ బోయిని లింగయ్య, మండల కన్వీనర్ కొండగడుపుల యాకయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, దాయం విక్రమ్ రెడ్డి,మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, పానుగంటి సుమతీదేవి కుమారులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సగ్గం నరసయ్య, మాజీ సర్పంచులు అబ్బ గాని పద్మ సత్యనారాయణ గౌడ్, నాగయ్య, తునికి సాయిలు, సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, చింతకుంట్ల వెంకన్న, దాసరి శ్రీను, మూరగుండ్ల వీరయ్య, పులు గుజ్జ నరసయ్య, భాష బోయిన వెంకన్న, ఉప్పుల రాంబాబు యాదవ్, ఎనగందుల మల్లేష్ నేత,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, క్రీడాకా రులు, క్రీడాభిమానులు కాంగ్రెస్నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## రైతు రుణమాఫీ పై స్పష్టత ఇవ్వని అధికారులు మళ్లీ అప్పులు చేసి తిరిగి రుణాలు చెల్లించాల్సిందేనా?

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 29 నిజం చెపుతాం:



రైతు రుణమాఫీ పై స్పష్టత ఇవ్వని అధికారులు మళ్లీ అప్పులు చేసి తిరిగి రుణాలు చెల్లించాల్సిందేనా?అని రైతుల ఆందోళన చెందుతున్నారు. సుమారుగా నెల రోజులుగా వస్తున్న సాంకేతిక సమస్యలు తోడవడంతో రుణమాఫీలు రుణం పొందిన రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కకుండా పోయిన సంఘటనలు సూర్యాపేట జిల్లాలో వివిధ మండలాలలో అనేకమందికి పెన్ పహాడ్ మండలంలో 29 గ్రామపంచాయతీలలో అనేకం ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయాలు ఒకవైపు, రైతుల నుంచి వస్తున్న ఒత్తిళ్ళ నడుమ వ్యవసాయ అధికారులు తలలు పట్టుకోవాల్సిన దుస్థితి దాపురించింది, బ్యాంకర్లు చేసిన తప్పిదాలకు క్షేత్రస్థాయిలోనే వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు అడిగే సమస్యలపై నివృత్తి చేయడానికి స్పష్టమైన విధివిధానాలు లేకపోవడంతో దాటవేయక తప్పడం లేదు, జిల్లాలో వేల మంది రైతుల నుంచి రుణమాఫీ జాబితాలో అర్హులు అయి ఉండి ప్రయోజనం దక్కలేదని వ్యవసాయ శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా దరఖాస్తులు చేసుకుంటున్నారు రైతుల నుంచి స్వీకరించిన అర్జీలను ఏ రోజుకు ఆరోజు జిల్లా ఉన్నంత అధికారులకు చేరవేయడం తప్ప సమస్యకు పరిష్కార క్షేత్రస్థాయిలో కనిపించకపోతుండడంతో అధికార యంత్రాంగంపై అన్నదాతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలు సర్దుబాటు చేయడంతో అనేకమంది రైతులు రుణ పరిమితి దాటి రుణమాఫీ పై నెలకొన్న కాలయాపనపై అధికార యంత్రాంగం నేటికీ స్వస్థత ఇవ్వడం లేదు ఫలితంగా అంతు సిక్కని సిక్కుములతో వ్యవసాయది రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు కార్యక్రమంలో భాగంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ తీసుకున్న రైతుల పేర్లు మాఫీ లిస్టులలో లేకపోవడంతో రేషన్ కార్డు అనుసంధానం బ్యాంకు ఎకౌంటు లకు చేయడం వలన ఇబ్బందులకు గురవుతున్నారని రైతాంగం రైతులు ఆరోపిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా కొంతమంది రైతులకు పెన్ పహాడ్ మండలంలో తెలంగాణ ప్రభుత్వం హయాంలో రుణమాఫీలు వచ్చి తిరిగి మళ్లీ క్రాప్ లోన్ తీసుకున్న వారికి మాఫీ రావడంతో అసలైన రైతులకు మాఫీ కాకపోవడంతో రైతులకు ఇబ్బందులకు గురవుతున్నారు బ్యాంకులో రైతులు క్రాప్ లోన్ తీసుకున్న తర్వాత మూడు సంవత్సరముల వరకు రెన్యువల్ చేసుకొని రైతులకు ప్రభుత్వం మాఫీ ఇవ్వడం లేదని బ్యాంకర్లు రైతులకు చెప్పడంతో రాష్ట్రవ్యాప్తంగా పది లక్షల మంది రైతులు అన్యాయం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు..

## లేఅవుట్ లలో మంచినీటి ప్రోజెక్టులు పూర్తిచేయాలి




పార్వతీపురం, ఆగష్టు 29(నిజం చెపుతాం ప్రతినిధి) : అమృత్ 2.0 పథకంలో భాగంగా ఇండ్ల లేవుట్ లలో మంచినీటి సరఫరా ప్రోజెక్టు పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో అమృత్2.0 పథకంపై నిర్వహించిన సమావేశంలో జిల్లాలో త్రాగునీటి ప్రోజెక్టుల పనులు ప్రస్తుత పరిస్థితిపై పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, ప్రస్తుత పైపులైనులు లీకులు వస్తున్నాయని, నీరు వృదా అవుతుందని, ఇళ్లనిర్మణాలకు సంబంధించి లేఅవుట్ లలో మంచినీటి లభ్యత లేకుండా అనువుకానిచోట్ల లేఅవుట్ నిర్మాణాలు చేపట్టారని, దాని కారణంగా నిర్మాణపనులు ముందుకు సాగటం లేదన్నారు.

జిలా ప్రజా ఆరోగ్య ఇంజనీరింగు అధికారి కె.జి.ఎన్. నర్సింగరావు మంచినీటి ప్రోజెక్టుల వివరాలను తెలియజేస్తూ నిర్మాణంలో గల ఇళ్లనిర్మాణాలు లేఅవుట్ లలో మంచినీటి సదుపాయం కల్పించుటకు అమృత్ 2.0 పథకంక్రింద పార్వతీపురం మునిసిపాలిటీ కి 5.02కోట్లరూపాయలు, సాలూరు మున్సిపాలిటీకి 3.20 కోట్ల రూపాయలు, పాలకొండ నగర పంచాయతీకి 2.16 కోట్ల రూపాయలు విలువ చేసే మంచినీటి పథకాలు మంజూరయ్యాయని, పథకాలు పనులు మద్యలోనే నిలిచిపోయాయని తెలుపగా పనులు పూర్తిచేసేందుకు కాంట్రాక్టరుతో మాట్లాడి పనులు ప్రారంభించేందుకు, పూర్తిచేసేందుకు చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

## యువతి యువకులకు అవగాహన అవసరం : అనంత జిల్లా కలెక్టర్



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 29 :

హెచ్ఐవి, ఎయిడ్స్ పై యువతి యువకులకు అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎడిసన్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎడిసెట్ నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ...యువత ఆరోగ్యంగా జీవిస్తూ మాదత ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు

## జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థి సంఘాలు



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 29:

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఒక్కో సీటుకు 30 వేల నుంచి 40 వేల వరకు డి సి ఓ అమ్ముతున్నట్లు ప్రజా దళిత విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ ఆరోపించారు. అనంతపురం కలెక్టరేట్ కార్యాలయాన్ని వారు గురువారం ముట్టడించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి విద్యార్థులు ధర్నా చేపట్టారు. డి సి ఓ మురళీకృష్ణను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థులు డిమాండ్ చేశారు.

## నటుడు దర్శన్ ను ఉరవకొండ మీదుగా బళ్లారికి తరలించిన పోలీసులు



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 29 :

బెంగళూరు సెంట్రల్ జైల్లో ఉన్న కన్నడ నటుడు దర్శన్ ను అనంతపురం జిల్లా ఉరవకొండ మీదుగా బళ్లారి సెంట్రల్ జైలుకు కర్ణాటక పోలీసులు తరలించారు. బెంగళూరు జైల్లో సకల సౌకర్యాలతో విలాసవంతంగా గడుపుతున్న ఫోటో లు నెట్టింట వైరల్ కావడంతో భారీ బందోబస్తు మధ్య నటుడుని బళ్లారి జైలుకు తీసుకెళ్లారు. అభిమాని రేణుక చార్య హత్య కేసులో దర్శన్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.

# స్ఫూర్తి ప్రధాత -రక్త దాత మాణికుమార్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం



తూర్పుగోదావరి జిల్లా (రాజానగరం)ఆగష్టు 29..నిజం చెపుతాం న్యూస్..

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం, కొండగుంటూరుకి చెందిన పెంటగట్ల మణికుమార్.. జిల్లాలో ముందు వరుసలో ఉండే రక్తదాతల్లో ఒకరుగా పేరు సంపాదించుకున్నారు. రక్తదానం కొరకు ఎవరైనా తనని అడిగిన వెంటనే స్పందించే గొప్ప సేవా గుణం ఆయన సొంతం. ఇప్పటివరకు 36 సార్లు తాను రక్తదానం చేయడమే కాకుండా సుమారు ఐదు వేల మందికి తాను రక్తాన్ని సకాలంలో సమకూర్చారు. ఎందరో నిరుపేదలకు ఆరోగ్య ఆర్థిక విషయాల్లో అండగా నిలుస్తూ సామాజిక సేవలో ముందుకు సాగుతున్నారు. ఈయనకు ఇంతవరకు 400 వరకు అవార్డులు దక్కడం విశేషం.అటువంటి మణికుమార్ సేవాభావం గౌరవిస్తూ విజయవాడ మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫౌండర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో బి. ఆర్. అంబేద్కర్ జాతీయ పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా మాణికుమార్ మాట్లాడుతూ.... ఎందరో మహనీయులు సేవాభావం గురించి చాలా గొప్పగా చెప్పారని, వారు సమాజ హితం కోసం తమ జీవితాన్నే త్యాగంచేసారని, అటువంటి మహనీయులే తనకు స్ఫూర్తి అన్నారు.ఈ సందర్భంగా మాణికుమార్ కి పలువురు అభినందనలు తెలిపారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు:

**ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



పార్వతీపురం ఆగష్టు 29(నిజం చెపుతాం ప్రతినిధి) : క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలను కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. జిల్లాలో మంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఉన్నారని ఎటువంటి శిక్షణ లేకపోయినా క్రీడలో రాణిస్తున్నారని, క్రీడాకారులకు తమ వంతుగా మంచి ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లాకి మంచి క్రీడా మైదానం అవసరం ఉందని వచ్చే ఏడాది లోగా మైదానం సిద్ధం చేసేందుకు అధికారులు సహకారంతో ముందుకు వెళ్తామన్నారు . అనంతరం కలెక్టర్ తో కలిసి వాలిబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే నెల1న తోటమ్మ తల్లికి సారే..సమర్పణం




నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)29- ఆగస్టు

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధ తోటమ్మ తల్లికి వచ్చే నెల (1-9 2024 ఆదివారం)తెలగపాలెం శ్రీరామమందిరం కమిటీ సభ్యులు, భక్తులు అమ్మవారికి సారే సమర్పించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8గంటల కు మేళ తాళాలు, డప్పు వైద్యాలతో అమ్మవారికి సారే ,నైవేద్యం పసుపు కుంకుమలు, సుగంధ ద్రవ్యాలు తీసుకొని ఊరేగింపుగా అమ్మవారికి సమర్పిస్తున్నట్లు శ్రీరామ మందిరం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# త్రాగునీరు వృధాగా పోతున్న పట్టించుకున్న నాధుడే లేడు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)29- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం జి బి సి రోడ్డు ప్రక్కన వివేకా ఫాస్టర్ స్కూల్ ఎదురు మున్సిపల్ త్రాగునీరు పైపు పగిలి గత పది రోజుల నుంచి నీరు వృధాగా పోతున్న పట్టించుకున్న నాధుడు లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పైపు లీకై త్రాగు నీటిలో మురుగునీరు కలిసి ప్రజలకు పలు రోగాలు ప్రభలక ముందే మున్సిపల్ అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక 5వ వార్డు డఫ్ పేట లో పైపు నుంచి నీరు వృధాగా పోతున్నది. వార్డు సచివాలయ ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని స్థానికులు మీడియాకు తెలిపారు.

## హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయండి..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)29- ఆగస్టు గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం పోలీస్ స్టేషన్ ఎదురు జి.బి సి రోడ్డు అభివృద్ధి విస్తరణలో భాగంగా డివైడర్ ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసి ప్రమాద హెచ్చరిక బోర్డు మరిచారు. రాత్రి వేళల్లో వాహన చోధకులు ప్రమాదాల బారిన పడే సూచనలు ఉన్నందున సంబంధిత అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇదే డివైడర్ చివర తహసిల్దార్ కార్యాలయం ఎదురు గతవారం ప్రవేట్ ట్రావెల్స్ బస్సు డివైడర్ ను ఢీకొని పెను ప్రమాదం తప్పడం గమనార్హం...

## ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం



నిజం న్యూస్ ఆగస్టు 29( ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా .ఎర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శివరాన్ని ప్రారంభించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు .అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలను ఎరిక్షన్ బాబు అభినందించి మెమొంటోలను బహుకరించారు. కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ మరియు టిడిపి నాయకులు సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి. ఎర్రగొండపాలెం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు మాజీ సర్పంచి చెవుల అంజయ్య . వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడ శ్రీశైల పత్తి నాయుడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడ చెన్న వీరయ్య మరియు టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు

## జేఎన్టీయూలో ఉత్సాహంగా స్పోర్ట్స్ డే పోటీలు



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 29 :

అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని మైదాన ప్రాంగణంలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా... పలు క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. దీనికి సంబంధించి కోకో ఫైనల్స్ విన్నర్ గా ఈసీఈ, రన్నర్ గా సివిల్ రాణించారు. వివిధ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు జేఎన్టీయూ స్పోర్ట్స్ సెక్రటరీ జోజి రెడ్డి అభినందించారు.

## అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్..



రూ.3.80 లక్షల నగదు, బంగారం స్వాధీనం.

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)29- ఆగస్టు

గుంటూరు జిల్లా, పెదకాకాని పోలీస్ స్టేషన్లో గురువారం మంగళగిరి నార్త్ ఎస్ డి పి ఓ సిహెచ్ మురళీకృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గుంటూరు ఫాతిమాపురం 1వ లైన్ కు చెందిన కురిచేటి సుబ్రహ్మణ్యం చెడు వ్యసనాలకు బానిసై వక్రమార్గంలో ఆదాయం సంపాదించాలని నిర్ణయించుకొని దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ నేపథ్యంలో పల్నాడు, గుంటూరు జిల్లాల హైవేలపై ముఖానికి మాస్క్ వేసుకొని వాహన చోదకులను టార్గెట్ గా చేసుకొని వారికి ఏటీఎం పోయిందని మాయ మాటలు చెప్పి కత్తితో బెదిరించి వారి దగ్గర ఉన్న సొమ్మును తీసుకొని ఊడాయించేవాడని తెలిపారు. ఈనెల 22 రాత్రి గుంటూరు వైపు వెళుతున్న ఓ వ్యక్తిని ఆపి ఆపి 5600 రూపాయలు బెదిరించి తీసుకున్నట్టు తెలిపారు. సదరు వ్యక్తి ఫిర్యాదు మేరకు పెదకాకాని సిఐ టిపి నారాయణస్వామి దర్యాప్తు ప్రారంభించి గత బుధవారం అదుపులోకి తీసుకొని నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు చేదించేందుకు సహకరించిన సిబ్బందిని మురళీకృష్ణ అభినందించారు.

## అనంత: ఇళ్ల చుట్టూ కుంటలు తలపిస్తున్న వర్షపు నీరు



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 29 :

ఇటీవల కురిసిన వర్షాలకు అనంతపురం రూరల్ పరిధిలోని రుద్రంపేట, వికలాంగుల కాలనీ తదితర ప్రాంతాల్లో ఇళ్ల మధ్య నీరు నిలిచి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. వర్షపు నీటికి మురుగు నీరు తోడు కావడంతో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. దోమలు వృద్ధి చెంది చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి నిరు నిల్వ ఉండకుండా. చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సేద్యం 'మూవీ ట్రైలర్ సూపర్ : హనుమాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ




నిజం చెబుదాం అనంతపురం ప్రతినిధి, నాగేంద్ర ఆగస్టు 29 :

అనంతపురం జిల్లా యువకులు తీసిన సేద్యం మూవీ ట్రైలర్ చాలా బాగుందని హనుమాన్ మూవీ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కొనియాడారు. రైతుల కష్టాలకు అద్దం పడుతూ తెరకెక్కించిన సేద్యం మూవీ చాలా బాగుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాని ఆదరించాలని కోరారు. సెప్టెంబర్ 6న విడుదల కానున్న ఈ చిత్రాన్నికి చంద్రకాంత్ పసుపులేటి దర్శకత్వం వహించారు.

## మంత్రి నారాయణ ను కలిసిన అనంతపురం ఎమ్మెల్యే



నిజం చెబుదాం అనంతపురం ప్రతినిధి నాగేంద్ర ఆగస్టు 29 :

విజయవాడలోని సచివాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని డంపింగ్ యార్డ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు, మున్సిపాలిటీ పరిధిలోని ఇతర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# 12 కిలోమీటర్లు సుమారు 18 గంటలు ట్రాఫిక్ జామ్

**రోడ్లు మరమ్మతు పనులు చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన**






పార్వతీపురం ఆగష్టు 29(నిజం చెపుతాం ప్రతినిధి) : ఒరిస్సా - ఆంధ్రకు సరిహద్దు ప్రాంతంలో వివిధ వాహనాలు భారీగా ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన పరిస్థితి గురువారం నెలకొంది. చిన్న చిన్న వాహనదారులు కూడా అటు ఒరిస్సా ఇటు ఆంధ్ర కి వెళ్ళలేక చాల ఇబ్బంది పడే పరిస్థితి లో కొమరాడ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు, కొమరాడ పోలీస్ సిబ్బంది సహకారంతో గోతులు కప్పడంతో సుమారు 18 గంటల తర్వాత ట్రాఫిక్ క్లియరెన్స్ అయ్యే పరిస్థితి, ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్ లో ఇరుకు పోవడంతో విద్యార్థులు, వైద్యం కోసం పార్వతీపురం రావలసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ సుమారు కిలో మీటర్లు నడుచుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. కొమరాడ మండల కేంద్రానికి అతి సమీపంలో బుధవారం రాత్రి ఆరు గంటల ప్రాంతంలో ఒరిస్సా నుండి ఆంధ్రాకి వస్తున్న భారీ ఇసుక లారీ పెద్ద గొయ్యిలో ఇరుకు పోవటంతో 18 గంటలు ట్రాఫిక్ 18 గంటల తర్వాత గ్రామ ప్రజల సహకారంతో ట్రాఫిక్ క్లియర్ అయింది. ఎన్నాళ్ళు ఈ కష్టాలు ఎన్నాళ్లు ఈ నరకాలు అడుగడుగు ట్రాఫిక్ గంట గంటకి యాక్సిడెంట్ ఇలా అయితే వాహనదారులకు ప్రయాణికులకు భరోసా లేదా.

రోడ్లు భవనాల శాఖ అధికారులు మాత్రం మా దగ్గర డబ్బులు లేవు గత ప్రభుత్వంలో ఈ గోతులు కప్పడానికి గాను ప్రతిపాదన పెట్టాము డబ్బులు రాలేదు ఈ ప్రభుత్వంలో ప్రతిపాదన పెట్టాం ఇంకా డబ్బులు రాలేదు మేమేం చేస్తామంటూ కార్యాలయంలో ఉంటూ చేతులెత్తిన పరిస్థితి!!గత పాలకులు ఇలాగే ఐదు సంవత్సరాలు కాలం ఇదిగో గోతులు కప్పుతాము అదిగో గోతులు కప్పుతాం అంటూ కాలయాపన తప్ప ఎక్కడ ఒక గొయ్యి పూర్తిస్థాయిలో కప్పని పరిస్థితి ఇలాంటి సందర్భంలో కూటమి ప్రభుత్వములో కూడా ఇదిగో గోతులు కప్పుతాము అదుగో గోతులు కప్పుతామని చెప్పి రెండు నెలల అయినా నేటికీ మరమ్మతులకు సంబంధించిన నిధులు విడుదల చేయని పరిస్థితి ఉన్నది అని అన్నారు. ఇప్పటికైనా పార్వతీపురం నుండి కునేరు మీదుగా మూడు రాష్ట్రాలకు వెళ్లే రహదారి మార్గంలో ఉన్న 14 పెద్ద గొయ్యిలను కప్పి అటు వాహనదారులకు ఇటు ప్రయాణికులు ప్రాణాలు కాపాడే విధంగా వెంటనే ప్రభుత్వం ఈ గోతులకు సంబంధించిన రోడ్లు భవనాల శాఖ అధికారులు ప్రతిపాదన పెట్టిన కోటి రూపాయలు విడుదల చేసి ఈ గొయ్యిలను కప్పి అటు వానదారులకు ఇటు ప్రయాణికులకు ప్రాణాలకు కాపాడాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోరుతున్నాం. లేని యెడల సెప్టెంబర్ 10వ తేదీన భారీగా ఒరిస్సా - ఆంధ్ర సరిహద్దు కునేరు వద్ద లారీ అసోసియేషన్ మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బందు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ క్రీడా దినోత్సవం



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)29- ఆగస్టు

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముందుగా జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో దేశానికి వరుసగా మూడు సార్లు స్వర్ణపతకాలను అందించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కుతుందన్నారు. ఆయన పేరుమీదనే భారత ప్రభుత్వం క్రీడల్లో అత్యున్నత పురస్కారమైన "మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న" అవార్డును క్రీడాకారులకు అందజేస్తుందన్నారు. విద్యార్థులందరూ ఆటల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు సెమిస్టర్‌లలో స్పోర్ట్స్‌కు సంబంధించిన అంశాలకు మార్కులు కూడా కేటాయించామన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, అనుకున్నది సాధించేదాకా కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా ఉండకుండా... ఎప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెడల్స్‌ను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు.**

**- రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 15000 వెంటనే ఇవ్వాలి**




కల్వకుర్తి ఆగస్ట్ 29 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-2 లక్షల పంట రుణం తీసుకున్న రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని అదే విధంగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాకు 15000 ఇవ్వాలని ఎం. ఆర్.ఓ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆగస్టు 15 వరకు మూడు విడతలుగా 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం అని చెప్పినప్పటికీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని అదేవిధంగా రెండు లక్షల ఉన్నటువంటి రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ కాలేదని రెండు లక్షల పైన ఉంటే మిగిలిన డబ్బులను బ్యాంకులో జమ చేస్తే 2 లక్షలు మాఫీ చేస్తామని పేపర్లో ప్రకటించినప్పటికీ దానిపై అధికారులు ఎవరూ ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి ప్రభుత్వంపై పోరాడుతం అని అదేవిధంగా రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పంట సహాయం ఎకరాకు 15000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ప్రభుత్వం వానాకాలం ముగిస్తున్నప్పటికీ ఈరోజు వరకు పంట సహాయం కింద ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వనందున సన్నా ,సిన్న కారు రైతులు తీవ్రంగా ఇబ్బందుల పాలు అవుతున్నారని సావుకారుల వద్ద మూడు రూపాల మిత్తికి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెంటనే రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు పదిహేను వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్రెడ్డి జిల్లా కార్యదర్శి పరశురాములు. సిఐటియు నాయకులు ఎన్. బాలయ్య రైతు సంఘం నాయకులు కిషోర్ సిపిఎం నాయకులు తిరుపతయ్య, యాదయ్య, రైతులు కృష్ణయ్య, పాండు, వాసుదేవ్, పర్వతాలు, శ్రీశైలం, బీరయ్య మొదలవారు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న డా. పట్లోళ్ల.సంజీవ రెడ్డి



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 28(నిజం చెపుతాం ) నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన జాతీయ క్రీడ దినోత్సవం లో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ళ.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యే గారికి గౌరవ వందనం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అప్పుడప్పుడు క్రీడలను కూడా ప్రోత్సహించాలి అలాగే పాఠశాలలో ఉపాధ్యాయుని కూడా విద్యార్థులకు క్రీడల గొప్పతనం గురించి చెప్పాలి. మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ ధ్యాన్ చాంద్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలిఅని అన్నారు.ధ్యాన్ చాంద్ మన దేశానికి ఒలంపిక్స్ క్రీడల్లో ఎన్నో బహుమతులను అందించడం జరిగింది. క్రీడల వలన మీ ఆరోగ్యం మంచిగా ఉంటుంది మీ జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుంది. కావున విద్య తో పాటు ఆటలను కూడా ఆడాలి అని అన్నారు. చివరకి టాస్ ఎగరవేసి వాలీ బాల్ ఆటనీ ప్రారంభించారు..మరియు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి. మరియు ప్రభుత్వ. ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అలాగే ప్లేయింగ్ టీచర్ మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు వారితో పాటు షాదుల్ సీడీసీ ఛైర్మన్, దామ నాగన్న మాజీ ఎంపీపీ, మారుతి రెడ్డి పిఏసిఎస్ చైర్మన్, నాగనాథ్ సార్ గారు,పండరి రెడ్డి మాజీ ఎం పి టి సి.కుర్తే శ్రీనివాస్ రెడ్డి, కాలే రాజు తుకారాం, తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఫోర్స్ స్కూల్లో క్రీడా దినోత్సవం

మంచిర్యాల (నిజం చెబుతాం) ఆగస్టు 29 ఆల్ ఫోర్స్ స్పోర్ట్స్ స్కూల్లో క్రీడా దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఫోర్స్ స్కూల్స్ అధినేత నరేందర్ రెడ్డి గారు పాల్గొని ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులతోపాటుగా క్రీడలలో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని వివరించినారు ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియపరిచినారు పాఠశాలల్లో జరిగే వివిధ క్రీడలను ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల క్రీడలను నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## చీపునుంతల గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**- ఉప్పల చారిటబుల్ ట్రస్టు కామినేని హాస్పిటల్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, వారి సౌజన్యంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**





కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 29 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):తలకొండపల్లి మండలం పరిధిలోని చీపునుంతల గ్రామంలో వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్,డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 216 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఎర్ర సువర్ణ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్ర నరోత్తం రెడ్డి, బత్తుల బాల కుమార్ గౌడ్, గోస్కె గిరి, బ్రహ్మ చారి, శేఖర్, తిరుపతి రెడ్డి, మధు, మల్లేష్, పర్వతాలు యాదవ్, యాది లాల్, తుమ్మలకుంట, మాజీ లక్ష్మణ్ నాయక్, దేవుల నాయక్, పండు నాయక్, పవన్, సాయినాథ్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏ.ఎన్.ఎం, ఆశావర్కర్లు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూదాన భూములను రక్షించాలి

**- గిరి ప్రసాద్ రాష్ట్ర సర్వోదయ మండలి ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్**



వనపర్తి బ్యూరో 29 ఆగస్టు (నిజం న్యూస్) : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో భూదాన భూములను రక్షించాలని రాష్ట్రసర్వోదయ మండలి మహబూబ్నగర్ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ గిరిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి జిల్లా భూదాన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని గురువారం సర్వోదయమండలి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) భాను ప్రకాష్ కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్కు వినతిపత్రం పంపుతామని భాను ప్రకాష్ చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 41 వేల ఎకరాల భూదాన భూములు ఉండగా, అందులో 10,000 ఎకరాలను పంపిణీ చేశారన్నారు. తక్కిన 31 వేల ఎకరాల్లో పలుచోట్ల భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. వాటిని రక్షించేందుకు పలు చర్యలు చేపట్టాలని కోరారు. ధరణి వెబ్సైట్లో 'భూదాన భూముల' సర్వే నెంబర్లకు ఎదురుగా 'భూదాన భూములు'అని నమోదు చేయాలన్నారు. దీనివల్ల ఆ భూములు కొనకుండా అమ్మకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. పేదలు దున్నుకుంటున్న భూదాన భూములు మినహా భూస్వాములు ఆక్రమించుకున్న భూములను కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో భూదాన భూముల వద్ద 'భూదాన భూముల'ని ఎమ్మార్వోలు బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. 'రాష్ట్రభూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటుకు ప్రతి జిల్లా కలెక్టర్ ప్రతిపాదన పంపాలని రాష్ట్ర సర్వోదయమండలి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లా లోని కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు, కలెక్టర్లు ప్రతిపాదనలు పంపితే 'రాష్ట్ర భూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటు కు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. సర్వోదయమండలి జిల్లా అధ్యక్షుడు జే రమేష్, కమిటీ సభ్యుడు కే శ్రీరామ్, గోపాల్, నాయకులు గోపాలకృష్ణ, కాకం బాలస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయ వద్దు

**- డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో ఆసుపత్రికి వస్తే తప్పకుండా రక్త నమూనాలను ఎలిజా పరీక్షలకు పంపించాలి**

**- తప్పనిసరి అయితే తప్ప గర్భిణీలకు సిజేరియన్ చేయవద్దు**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో 29 ఆగస్టు (నిజం న్యూస్) : డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే తప్పకుండా రక్త నమూనాలను ఎలిజా పరీక్షలకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం వనపర్తి వనపర్తి పట్టణంలోని సుధా నర్సింగ్ హోమ్, సృష్టి హాస్పిటల్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, ఎంత చార్జి వసూలు చేస్తున్నారు అనే వివరాలతో పాటు సీజనల్ వ్యాధి అనుమానిత రోగుల నుండి రక్త నమూనా సేకరించి ఎలిజా పరీక్షలకు తప్పనిసరిగా పంపించాలని ప్రైవేట్ డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయవద్దని చికిత్సకు ఎంత చార్జి తీసుకుంటారో సూచిక బోర్డు పెట్టాలని సూచించారు.గర్భిణీలు ప్రసవానికి వస్తే సిజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు జరిగేవిధంగ చూడాలన్నారు. తప్పనిసరి అయితే తప్ప సిజేరియన్ చేయొద్దని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ప్రసవాల రిజిస్టరు పరిశీలించారు. సెల్లార్ ను కేవలం వాహనాల పార్కింగ్ కు మాత్రమే ఉపయోగించాలని ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సృష్టి హాస్పిటల్ లోని సెల్లార్ లో ఎక్సరే గది ఉండటం, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతరత్రా సామాన్లు ఉండటం గమనించిన కలెక్టర్ మున్సిపల్ ఇంజనీరును పిలిపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెల్లార్ లో కేవలం వాహనాలు నిలిపేందుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని తెలిపారు.వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలిసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం జంగిడిపురం ఎస్సీ ప్రిమెట్రిక్ బాయ్స్ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషితను ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని వార్డెన్ ను ఆదేశించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషిత, వైద్యులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల మహేందర్ జన్మదిన వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29,( నిజం న్యూస్ )ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు ఉప్పల్ రమేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సమాజ సేవకులు ఆకుల మహేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ఉప్పల్ లోని రామస్వామి ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మండల నిర్వాహకుల సమావేశం అనంతరం బి ఆర్ ఎస్ కార్యకర్తలు మిత్రులు కాలనీల అధ్యక్షులు తదితరుల మధ్య ఘనంగా ఆకుల మహేందర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు, కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన అధ్యక్షుడు జట్ట కిషోర్, గత 22 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు, ఉప్పల్ డివిజన్లోని అలు కాలనీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు మిత్రులు పాల్గొన్నారు,

## గణేశ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భారీ బందోబస్తు నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

**- నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**

**- వివిధ విభాగాల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29నిజం న్యూస్)గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్., భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. హాజరైన వారితో చర్చించి క్షేత్ర స్థాయిలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ఏర్పాటు నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని, కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను భక్తులు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటికుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లు, బారికేడ్లను, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి ఎస్ బి కరుణాకర్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎల్ బి నగర్ మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, పలువురు ఏసిపిలు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 28(నిజం చెపుతాం )నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలోనీ రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన లిడాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవానికి మరియు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. మరియు గత ప్రభుత్వం ఎంతో మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆపడం జరిగింది వాళ్లు కాంగ్రెస్ పార్టీ అని తెలిస్తే చాలు వాళ్ళ చెక్కులను ఆపి వారికి అనేక ఇబ్బందులు పెట్టడం జరిగేది 4 సంవత్సరాల నుండి వారు ఆపిన చెక్కులను కూడా మేం వచ్చాక లబ్ధిదారులకు అందివ్వడం జరిగింది కానీ మా ప్రభుత్వం పార్టీలకతీతంగా పేద మధ్య తరగతి ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందివ్వడం జరుగుతుంది అని ఎమ్మెల్యే అన్నారు.. మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో లబ్ధిదారుల నుండి ఎవరైనా నేను ఇప్పి%శీ%చ్చినా అని అలాగే మండల కార్యాలయంలో కూడా ఎవరైనా డబ్బులు అడుగుతే నా దృష్టికి తీసుకురావాలని నేను చెబుతున్నాను .మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వ ఉన్నతధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్**



వనపర్తి బ్యూరో 29 ఆగస్టు (నిజం న్యూస్) : కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లను ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని, ప్రజలు ఆయా పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూమ్ 63039 23200 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసినా, మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్యకు కారణం అయినా, అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.అదేవిధంగా పిడి ఆక్ట్ ను కూడా అమలు చేస్తామని ఎస్పీ అన్నారు.వనపర్తి జిల్లా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలియజేసారు.

## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయం" శ్రావణమాస అమావాస్య భక్తులకు ఆహ్వానం, ఉప్పోజి బలవంత చారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29( నిజం న్యూస్)ఉప్పల్ శ్రీ శివ శంకర మహమ్మాయి దేవాలయం సోమవారం శ్రావణ మాస అమావాస్య సందర్భంగా 11:00 లకు కుంకుమార్చనలి " శ్రీ మహామాయి దేవి ప్రత్యేక పూజలు"లి మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ ఉప్పోజి బలవంతా చారి, భక్తులకు ఆహ్వానించారు

## విద్యుత్ శాఖ జిల్లా స్టోర్ ఏర్పాటు కోసం సిఎండి ముషారఫ్ అలీ కి వినతిపత్రం



నారాయణపేట జిల్లా ప్రతినిధి అగష్టు 29 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లాలో విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో ఏడాది లో అడుగు పెడుతున్న నేటికీ జిల్లా స్టోర్ లేనందున విద్యుత్ శాఖ కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నారాయణపేట కు అకస్మాత్తుగా విద్యుత్ శాఖ తెలంగాణ సి.ఎం.డి ముషారఫ్ అలీ రాకను తెలుకుని స్థానిక విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మరియు వారి బృందం సభ్యులు సి.ఎం.డి కి వినతిపత్రం సమర్పించారు. ఇందులో నారాయణపేట జిల్లా కు నూతన ఎస్సీ భావంతో పాటు, జిల్లా స్టోర్ మంజూరు చేసి కాంట్రాక్టర్లకు మరియు రైతుల భాధలు తీర్చాలని ఆ వినతిపత్రం లో పేర్కొన్నామని కాంట్రాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షులు పోలేమాని కృష్ణ,కాంట్రాక్టర్లు కతాల్, శ్రీకాంత్,మోదీన్,అశోక్ గౌడ్ ,పాషా,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మొదటిసారిగా గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో.. నార్కోటిక్ డాగ్ ను ఉపయోగించి నిర్బంధ చెకింగ్



రామగుండం ఆగస్టు 29, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:గురువారం రోజున గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో బాపూజీ నగర్ ఏరియాలో నిర్బంధ చెకింగ్ చేయడం జరిగింది.ఈ ప్రాంతంలో చాలావరకు వేరు,వేరు జిల్లాల నుంచి, వేరు,వేరు రాష్ట్రాల నుంచి,ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి ఇండ్ల కిరాయికి తీసుకొని కూలి పనులు,ఇతర పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ ఎవరైనా ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే అవకాశం ఉందన్న ఉద్దేశంతోనే ఈ నిర్బంధ చెకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. కార్పొరేటర్ మహంకాళి స్వామి,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది.ఇందులో ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఎలాంటి మత్తు పదార్థాలు ఉపయోగించరాదని ముఖ్యగా గంజాయి,డ్రగ్స్ తీసుకున్నట్లయితే వారి పైన కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మత్తు పదార్థాలను రవాణా చేసిన,అమ్మిన వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేయడమైనది. అలాంటి వారి పైన పోలీసు నిఘా ఎల్లప్పుడు.. ఉంటుంది. ప్రజలకు ఏమైనా సమాచారం తెలిస్తే ఆ సమాచారం పోలీస్ కి ఇవ్వాలని కలపడం జరిగింది.అదేవిధంగా రాబోయే గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ గణేష్ ఉత్సవాలకు సంబంధించి సూచనలు చేయడం జరిగింది.అదేవిధంగా ఈ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇక్కడ ప్రాంత వాసులను కోరడం జరిగింది.ఈ సీసీ కెమెరాల ద్వారా ఈ ప్రాంతం నిరంతరం నిఘా నీడలో ఉంటుందని ఏ సమస్య వచ్చినా త్వరగా పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుందని, సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. యువతీ,యువకులు సోషల్ మీడియాలో ఎక్కువగా ఫోటోలు పెట్టడం వలన సైబర్ దా డీ జరుగుతున్నది. కాబట్టి,సైబర్ నేరాలకు సంబంధించి సైబర్ నేరాలు చేసే నేరస్తులు ఏ విధంగా వారిని ట్రాప్ చేస్తారో వివరించడం జరిగింది.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వివరించడం జరిగింది.అదేవిధంగా యువకులు యువతీ యువకులు మీడియా ట్రాప్ లో పడి ప్రేమ ఇతర సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉందని,ఉన్నందున వారి తల్లిదండ్రులు పెద్దలు చెప్పిన మాటలు విని మంచిగా చదువుకొని భవిష్యత్తులో సన్మార్గంలో నడవాలని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది వరకు లోకల్ పోలీస్ లు,సాయుధ పోలీసులు, 20 మంది ప్రత్యేకంగా పోలీస్ లు, సూపర్ డాగ్ ఉపయోగించి మత్తుపదార్థాలకు సంబంధించి,పేలుడు పదార్థాలకు సంబంధించిన



వాటి గురించి కూడా చెక్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం ప్రజల యొక్క రక్షణ కోసం భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ ఉన్న కాలనీవాసులందరూ కూడా.. సహకరించినందుకు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి, ఎం రమేష్. వన్ టౌన్ ఇన్స్పెక్టర్, ఇంద్ర సేనా రెడ్డి.ఎస్ఐలు భూమేష్, రమేష్ శ్రీనివాస్. రామగుండం ఎస్ఐ సమ్మయ్య, గోదావరిఖని 2టౌన్ ఎస్సై లు, ఎస్ కే ఫరీద్, అహమదుల్లా మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం మేయర్



రామగుండం ఆగస్టు 29, నిజం న్యూస్. రామగుండం నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని మేయర్ బంగి అనిల్ కుమార్ పారిశుద్ధ్య పర్యవేక్షకులకు సూచించారు.నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పని తీరుపై బుధవారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. సుమారు నాలుగు వందలకు పైగా సిబ్బంది,50 ఆటో ట్రాలీ లు,ట్రాక్టర్ లతో క్షేత్ర స్థాయిలో నిత్యం శుద్ధి చేస్తున్నప్పటికీ చెత్త పేరుకుపోయిందని తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు.క్షేత్ర స్థాయి పర్యవేక్షణలో లోపాలు ఉంటే సిబ్బంది సరిదిద్దుకోవాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించేవారిని ఇక నుండి ఉపేక్షించేది లేదని అన్నారు.ఆరు బయట,రోడ్లు, కాలువల్లో చెత్త పడ వేసే వారికి జరిమానా విధించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్, సెక్రెటరీ రాజు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు,సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# సింగరేణి సీ ఎ డి బలరాం నాయక్ ఐ ఆర్ ఎస్ ను కలసీన, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్





రామగుండం ఆగస్టు 29, నిజం న్యూస్.తేదీ 28-08-2024 , బుధ వారం హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి.ఈ సమావేశంలో సింగరేణి భవిష్యత్ కార్యాచరణ,నూతన బొగ్గు గనుల ప్రారంభం, నూతన ఉద్యోగ కల్పన, కార్మికుల ఉద్యోగ రక్షణ, కార్మికుల సంక్షేమం, వంటి వివిధ అంశాల పై చర్చించారు. అనంతరం, సిఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ తో.. ప్రత్యేకంగా కలసి పలు విషయాలపై రీప్రజెంటేషన్స్ ఇచ్చారు.ముఖ్యంగా.. కార్మికుల లభాల వాట వెంటనే ప్రకటించాలని,190/240 మాస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్స్ కి,వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వాలని,సింగరేణి వ్యాప్తంగా గ్రీవెన్స్ సెల్ ను మరింత పటిష్టం చేయాలని, ఉత్పత్తి పరంగా ఉద్యోగులందరికీ అందరికీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని, మెడికల్ బోర్డ్ లో 24 నెలల నిబంధన తీసివేయాలి అని వెల్లి ఫిట్ ఫర్ సెమ్ జాబ్ వచ్చిన వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే 12 నెలలు ఉండాలి అనే నిబంధన తీసివేయాలని. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రి లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, ఎన్-1 నిబంధన తిసులివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి,జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో సెప్టెంబర్ 4న జిల్లా స్థాయి శారీరక వ్యాయామ క్రీడాపోటీలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 29: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి క్రీడా మైదానంలో సెప్టెంబరు 4 న జిల్లా స్థాయి శారీరక వ్యాయామ క్రీడా సంఘం ఆధ్వర్యంలో చిన్న విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి పి.సమ్మయ్య తెలిపారు. 14, 16, 18, 20 ఏళ్లలోపు విభాగాల్లో బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు సెప్టెంబరు 4 న ఉదయం 8 గంటలకు హాజరు కావాలని సమ్మయ్య కోరారు.

# జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 28, (నిజం న్యూస్).పట్టణంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని సర్జికల్, జనరల్ మెడిసిన్, వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న పేషెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ పేషెంట్ వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా వారిని అడిగితెలుసుకున్నారు. పేషేంట్ల యొక్క కేసు షీట్ లను పరిశీలించి వారికి అందిస్తున్న వైద్యాన్ని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులలో ఉన్న మందులను పరిశీలించారు.ఆసుపత్రులలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు.తెలంగాణ డయాగ్నస్టిక్ ను పరిశీలించి ప్రతిరోజు ఎన్ని టెస్టులు టి.హబ్ కు వస్తున్నాయని, ఎక్కువగా ఎక్కడినుండి శాంపిల్స్ వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఎం.ఓ డాక్టర్ జగదీశ్వర్,డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

# సీరోలు పోలీస్ స్టేషన్ అకస్మాకంగా తనిఖీ చేసిన డిఎస్పి సురేష్






కురవి,సీరోలు,నిజంచెపుతాం,ఆగస్టు, 29: గురువారం సిరోలు పోలీస్ స్టేషన్ ని తొర్రుర్ డిఎస్పీ సురేష్ ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పలు రికార్డులను పరిశీలించారు,స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించి సిబ్బంది తో పలు సమస్యలు చర్చించారు.స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాద ప్రవర్తించాలన్నారు,బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## - పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్




రామగుండం ఆగస్టు 29, నిజం న్యూస్.టాక్టీస్,ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు మ్యాపింగ్ పై శిక్షణ రామగుండం పోలీస్ కమీషనర్ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ఆదేశాల మేరకు విపత్కర పరిస్థితులలో శత్రు మూకలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మావోయిస్టు కార్యకలాపాలను జరగకుండా నిరోధించేందుకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ఐ లకు టాక్టీస్,ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు మ్యాపింగ్ పై పూర్తి అవగాహనా కొరకు ఒక్కరోజు తేది :28-0-8-2024 నా ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు నిష్ణాతులైన అర్మ్డ్ రిజర్వుడు అధికారుల చేత ఎస్ఐ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు.ఫిజికల్ ఫిట్నెస్,ఆయుధ వినియోగం,అంబుష్, వెహికల్ అంబుష్, టాక్టికల్ మూమెంట్, పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రాంతం మ్యాప్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలి,అవసరాన్ని బట్టి అనుసరించాల్సిన టాక్టికల్ ఆపరేషన్స్ వ్యూహం లో మెళకువలతో పరిస్థితులకు అనుగుణంగా ఎలా వ్యవహరించాలి అన్నారు.ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర,ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు,ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, ఆర్ ఐ ఆపరేషన్స్,శ్రీనివాస్, ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ వెంకటేష్,అనిల్, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య శిక్షణ తరగతులు తీసుకోవడం జరిగింది.

# రామగుండం మున్సిపల్ కార్యాలయంలో ..క్షేత్ర స్థాయి సిబ్బందికి రెయిన్ కోట్ల పంపిణీ



రామగుండం ఆగస్టు 29,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు అందించే అన్ని ప్రయోజనాలను వర్తింప జేస్తున్నామని నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు.క్షేత్ర స్థాయి సిబ్బందికి బుధవారం రెయిన్ కోట్లను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు పని ముట్లు,రక్షణ సామగ్రి,చెప్పులు, కొబ్బరి నూనె,బెల్లం దుస్తులు క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్, కార్పొరేటర్లు మహంకాళి స్వామీ,బొంతల రాజేష్, ముస్తఫా,నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురలీధర్ రావు,యాకయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.కాగా అంతకు ముందు మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ నెల 31న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా గోదావరి ఖని చౌరస్తాలో స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్న%శీ%దున లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని మేయర్, కమిషనర్ కోరారు.

# ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 29 నిజం న్యూస్ :క్రీడారంగంలో ధ్యాన్ చంద్ఒక ధ్రువతార అని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన జన్మదిన వేడుకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు.మేజర్ ధ్యాన్ చంద్ ఒక భారతీయ ఫీల్డ్ హాకీ ఆటగాడిగా ప్రపంచ చరిత్రలో కీర్తింపబడినాడని అన్నారు.అతను 1928, 1932 మరియు 1936లో, ఫీల్డ్ హాకీలో భారతదేశం ఆధిపత్యం చెలాయించిన కాలంలో, మూడు ఒలింపిక్ బంగారు పతకాలను సంపాదించడంతో పాటు,తన అసాధారణ బాల్ నియంత్రణ మరియు గోల్-స్కోరింగ్ విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడని 1928 నుండి 1964 వరకు ఎనిమిది ఒలింపిక్స్‌లో ఏడింటిలో భారతదేశం ఫీల్డ్ హాకీ ఈవెంట్‌ను గెలుచుకోవడంతో అతని ప్రభావం ఈ విజయాలలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. క్రీడారంగంలో ఆయన చేసిన విశేష సేవలకు గాను అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఏటా ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్, ఆదిలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 29 నిజం న్యూస్ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో పురుషోత్తమాయ గూడెం,ఇటుకల గడ్డ తండా మరియు మున్సిపాలిటీ పరిధిలో ఎస్టి బాయ్స్ హాస్టల్, కూన్య తండా లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాల్లో 150 మంది కి రక్త నమూనాలు సేకరించి, పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగింది. ప్రజలు ముఖ్యం గా పరిసరాలు పరిశు భ్రత పాటించాలని ,ఈగ లు, దోమలు అవాసాలు పెరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని,స్వచ్ఛమైన నీరు త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నపుడే తినాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల పరీక్షలు ప్రతి రోజు చేయడం జరుగుతుందని ప్రజలు అందరు వినియోగించుకోవాలిని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవిడర్లు సాయిశ్రీ, అఖిల, సిరి, హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, ఆచార్యులు, లక్ష్మి, ఏఎన్ఎంఎస్ , ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కురవి, నిజంచెపుతాం, ఆగస్టు, 29: కురవి మండలం కేంద్రంలో మన ప్రియతమ నాయకులు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండల మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలగాని శ్రీనివాస్ గౌడ్,అవిర మోహన్ రావు,మాజీ సర్పంచ్ తుకారాం నాయక్,బీసీ నాయకులు రైతు సంఘం అధ్యక్షుడు బెడద వీరన్న,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బాదే వీరభద్రం,సీనియర్ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత దైద భద్రయ్య,డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సుధాకర్,పార్టీ నాయకులు దైద రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29,( నిజం న్యూస్). ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.ఆర్.డి.ఎ, సెర్ఫ్ అధికారులతో మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి పాల్గొన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేయాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొందన్నారు.మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్ పై అవగాహనపెంచుకోవాలన్నారువ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలలో ఏర్పాటు చేసే మహిళా క్యా%శీ%టీన్ లను ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. ప్రజా రవాణా ఉన్నటువంటి స్థలాలలో, రద్దీ గల స్థలాలలో మహిళా క్యా%శీ%టీన్ ఏర్పాట్లు చేసేందుకు చొరవ తీసుకొంటే బాగుంటుందని, అదే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసిన మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పౌల్ట్రీ ఫారాలు, పాడి పశువుల యూనిట్లు, కోళ్ల ఫారాలు, మిల్క్ పార్లర్లు, చేపల విక్రయ కేంద్రాలు,మైక్రో ఎంటర్ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కష్టం హైరింగ్ సెంటర్ వంటి 13 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకొనుటకు ఈ సెక్టార్లలో జీవనోపాధి కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు డి.ఆర్.డి.ఏ జయశ్రీ, డి.పి.ఎం లు నళిని,శ్రీనివాస్, రాజు మెప్మా అధికారి విజయ, ఈ.డి.యం ప్రశాంత్ పాల్గొన్నారు.

## వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలి లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు



రామగుండం ఆగస్టు 29,నిజం న్యూస్. రామగుండము కమీషనరేట్ పరిదిలో ఆనధికారిక వాహనాలకు ప్రెస్, ఆర్మీ, పోలీస్,ఇతర స్టిక్కర్ ఉన్న, నెంబర్ ప్లేట్స్ సరిగాలేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ :పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్అర్హత లేని వాహనాలపై ఉండే ప్రెస్,ఆర్మీ,పోలీస్, ఇతర శాఖల స్టిక్కర్ల ఉంటే తొలగించాలని, వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని, వాహనాలకు బ్లాక్ ఫిలిమ్‌లు తొలగించాలని, వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రా లు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు కంపని నుండి వచ్చిన సైలెన్సర్ కాకుండా మాడిఫై చేస్తే వాటిని, సైరన్ లు సెప్టెంబర్ 02వ తేది లోపు తొలగించాలని వాహనదారులకు ముందస్తు సమాచారం ఇవ్వడం జరుగుతుందని, సెప్టెంబర్ 03వ తేది నుండి రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబందనలకు విరుద్దమగా,ట్రాఫిక్ నిబందనలను ఉల్లఘించిన వారికి జరిమానాలు విదిస్తూ వాహనాలు సిజ్ చేయడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ గారు ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ ... కొన్నిచోట్ల కొంతమంది పోలీస్,ఆర్మీ ,ఇతర డిపార్టుమెంట్ స్టిక్కర్, మీడియా సంస్థల్లో పనిచేయకున్నా ప్రెస్ అని యధేచ్చగా తమ వాహనాలపై వేసుకుని తిరుగుతున్నారని, వాటిని వెంటనే తొలగించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.వాహనాలకు నెంబర్ ప్లేట్లను తమకు ఇష్టమొచ్చినట్లుగా, ఇతరులను ఆకర్షించేటట్లుగా మార్చేస్తున్నారు. ఉదాహరణకు 8055 నెంబరును బి ఓ ఎస్ ఎస్ లాగా మార్చేస్తున్నారు.

వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేయడం, నెంబరు ప్లేటు లేకుండా,నెంబర్ కనిపించకుండా నెంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు అంటించడం,నెంబర్ కనిపించకుండా బెండ్ చేయడం, రకరకాల డిజైన్లతో నెంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేయడం నేరం.వాస్తవానికి రోడ్డు ప్రమాదాల్లో గానీ, ఇతరత్రా కేసులు ఛేధించడంలో వాహనాల నెంబర్లే ప్రధాన పాత్ర పోషిస్తాయి.అలాంటిది వాహనాల నెంబర్లు కనబడకుండా కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనాల నెంబర్ ప్లేట్లు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ( హెచ్ ఎస్ ఆర్ పి) తప్పని సరిగా ఉండాలి.కొంతమంది యువత ద్విచక్రవాహనల సైలెన్సర్ మాడిఫై చేసి పెద్ద శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ,సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వివిధ రకాల ప్రైవేటు వాహనాల కు ఎలాంటి అనుమతులు లేకుండా అత్యవసర సేవల సందర్బంగా వినియోగించే సైరన్ లను ఏర్పాటు చేసినారు.అట్టి వాహనదారులు వారం లోపు స్వచ్చందంగా తొలగించుకోవాలని, సైరన్లను తొలగించని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది వాహనాల అద్దాలకు పూర్తిగా కనిపించకుండా బ్లాక్ ఫిలిమ్‌లు వేసుకొని తిరగడం చేస్తున్నారు. వెంటనే తొలగించాలని తెలిపారు.వాహనాల ముందు విండోకు 70 శాతం వెలుతురు వచ్చే విధంగా,వెనుక విండోకు 50 శాతానికి తక్కువ కాకుండా వెలుతురు వచ్చే విధంగా తయారు చేయాలని నిబంధనలున్నాయన్నారు. ప్రతిఒక్క వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రా లు లేకుండా, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని వాహనాలు నడిపడం,తాత్కాలిక రిజిస్ట్రేషన్‌తో రిజిస్ట్రేషన్ చేయకుండ వాహనాలు నడపడం చేస్తున్నారు అట్టి వారి వాహనాలు సిజ్ చేయడం జరుగుతుంది. పైన తెలిపిన ఆదేశాలు,సూచనలు వాహనదారులు అందరు పాటించి నిబందలకు విరుద్ధంగా ఉన్న వారి వాహనాలను నిబందనల ప్రకారం సెప్టెంబర్ 02వ తేది లోపు మార్చుకోవాలని సూచించారు.సెప్టెంబర్ 03 తేది నుండి ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి తెలిపారు.

## రైతు రుణమాఫీ అట్టడుగు రైతుకు అందించాలి




**- ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి**
**- సిపిఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29,( నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 42 లక్షల రైతు కుటుంబాలకి 31 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని, ఎలాంటి షరతులు లేకుండా అట్టడుగున్న రైతుకు రుణమాఫీ అందించాలని రైతు రుణమాఫీ రైతు భరోసా సాధించేవరకు రైతాంగం ఐక్యమత్యంగాఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ మండలం అమనగల్ సిండికేట్ బ్యాంక్ వద్ద సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు.రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని రైతు భరోసా కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండాసంపూర్ణంగా అమలు చేయాలని పెద్ద పెట్టిన నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని సన్న చిన్న కారు రైతులందరికీ రుణమాఫీ అమలు చేస్తామని చెప్పినమాట అసంపూర్తిగా అమలు చేసిందన్నారు. కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందన్నారు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దాన ప్రకారం తన చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలంటే అట్టడుగున ఉన్న రైతుకు రుణమాఫీ అందించాలని, రైతు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు సుమారు 60 శాతం మంది రైతులకు రుణమాఫీఅమలుకాలేదన్నాఆ రుణమాఫీ కోసం కొందరికి రుణమాఫీ బ్యాంకులలో పడి అనేకమందికి పడకపోవడంతో గ్రామ సీమలో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు తమకు రుణమాఫీ అమలవుతుందో కాదేమోనని ఆవేదన చెందుతున్నారని ఆయన చెప్పారు .కేంద్రంలో బిజెపి సర్కార్ రైతు మెడలో ఉరితాళ్ళు వేసే విదంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. పోరాడి రైతులు చట్టాలు రద్దు చేసుకున్నారని చెప్పారు 2020సంవత్సరంలో కేంద్ర బీజేపీ సర్కార్ విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి రైతు మోటార్లకు మీటర్లు బిగించాలనియోచిస్తుందన్నారు బిజెపి రైతాంగ వ్యతిరేక విధానాలకు పై సంఘటితంగా రాజకీయాలకతీతంగా ప్రజలు ఉద్యమించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలన్నారు. అట్టడుగు రైతుకు అందే వరకు రుణమాఫీ అందేంత వరకు సిపిఎం రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలోలి మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ జోగ్యనాయక్ నాగవెల్లి సురేష్ .మంఖ్య క్రిస్ట్ .గూగుల్ లోతు చందు తులసియా. పూజారి వెంకటయ్య లూనావత్ మంతి .లాకావత్%శ్రీ% వీరన్న లక్ష్మి. అంగిరేకుల పూలమ్మ. ఇస్లావత్ రంగమ్మ సేవ. లక్ష్మీ అలివేలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంఫాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ గా డాక్టర్ హాట్కర్ బాలాజీ నాయక్

స్టేట్ బ్యూరో, ఆగస్టు 29,( నిజం న్యూస్) ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ గురూజీ మాస్టర్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు సార్ ఆధ్వర్యంలో ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ అనేది ఇంపాక్ట్ నినాదంతో హైదరాబాద్ లో గల మినర్వా గ్రాండ్ హెూటల్లో2 రోజులుగా చాలా ఘనంగా జరిగింది.నవభారత నిర్మాణానికి రాలెత్తి కూలీలమేములనే నినాదంతో ఎంతో మందిని నైపుణ్య దానాన్ని పంచి ఇంపాక్ట్ ద్వారా ట్రైనర్స్ గా తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ అనేది 50 రోజులు జూమ్ మీటింగ్ ద్వారా ఆన్లైన్ ఉంటుంది .రెండు రోజులు హైదరాబాదులో ఒక స్టార్ హెూటల్లో ఆఫ్ లైన్ కండక్ట్ చేస్తారు.ఈ టి టి డబ్ల్యూ ఎస్ 166 బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో 50 మంది లో అందరికంటే బాగా పెర్ఫార్మన్స్ చేసినందుకు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డును మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాల పాఠశాలలో పిజిటి గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డాక్టర్ హట్కర్ బాలాజీ నాయక్ మాస్టర్ మోటివేటర్ గంప సార్ మరియు స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్ సార్, ఇంచార్జ్ రేష్మ విశ్వ శ్రీ, మెంటర్స్ రమేష్ కాంత్, సుమిత్ర రమేష్ , %ఉ%ప్రముఖుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అండ్ అవార్డును తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది . అంతేకాకుండా గతంలో దామరవంచ గిరిజన గురుకుల పాఠశాలలో పనిచేసిన సమయంలో కరోనా సమయములో స్కూల్ ఎడ్యుకేషన్ ఎస్ సి ఈ ఆర్ టి కౌన్సిల్ పోర్టల్ లో పనిచేసినందు గాను సోషల్ సర్వీస్ విభాగంలో నేషనల్ విస్డం అవార్డును అందుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి మైసూర్ లో కెరియర్ గైడెన్స్ కౌన్సిలింగ్ అనే అంశంపై పరిశోధన చేశారు.ఉస్మానియా యూనివర్సిటీలో ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదనంతరం గంప నాగేశ్వరరావు



ఆధ్వర్యంలో నడుస్తున్న ఇంఫాక్ట్ లో చేరి నిరంతరం విద్యార్థులాగా మరేంతో విద్యాసామర్థ్యాలు నేర్చుకొని తాను చేస్తున్న గిరిజన గురుకుల సొసైటీ లోని విద్యార్థులకు ఉపయోగపడేందుకు కొన్ని నేర్చుకోవడం జరిగిందని తద్వారానే బెస్ట్ ఇంపాక్ట్ ట్రైనర్ గా అవార్డు రావడం జరిగింది అన్నారు.మానవజన్మ సార్థకత వచ్చి పోవడం కాదు సమాజానికి మన వంతుగా ఏదైనా ఇచ్చి పోవాలి . బాస్ అనే ఆశయంతో నా వంతుగా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కళాశాలలో పరీక్షలు ఎలా హ్యాండిల్ చేయాలి జీవితంలో ఫెయిల్యూర్ సక్సెస్ ని ఏ విధంగా మేనేజ్ చేయాలి, ఒక ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి ఎదగడానికి జీవితంలో లక్ష్యాలను సాధించడానికి పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి ఉచితంగా మోటివేట్ చేయడానికి నన్ను సంప్రదించగలరు . ఫోన్ నెంబర్ :8978264825

## మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

**- ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి.**
**- ఎఫ్ ఐ ఆర్ లను నిష్పక్షపాతంగా నమోదు చేయాలి.**
**- డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలి.**
**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29,( నిజం న్యూస్)మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ గురువారం సుధీర్ రాంనాథ్ కేకన్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు ఆహ్లాద్దకరంగా ఉంచుకోవాలని అన్నారు.మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న పోలీస్ సబ్సిడరీ కాంటీన్ ను సందర్శించారు. పోలీస్ సబ్సిడరీ కాంటీన్ లొ తక్కువ ధరకు లభించే నిత్యావసరాల వస్తువులు పోలీస్ సిబ్బంది ఉపయోగించుకోవాలి అన్నారు. పక్కనే ఉన్న పోలీస్ మినరల్ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు.అనంతరం స్టేషన్లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్ లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ స్టేషన్ వస్తే న్యాయం చేకూరుతుంది అనే విధంగా పనిచేయాలనీతెలియచేసారు.నేర పరిశోధనలో ఇన్వెస్టిగేటివ్ అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియ చేయాలనీ భాధిత వ్యక్తులు ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్ వస్తే వారి సమస్యను విని వారికి న్యాయం చేస్తాం అనే నమ్మకం కలిగేలా ప్రవర్తించాలని ఎస్పీ గారు తెలియజేశారు.పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రూరల్ ఎస్.ఐ దీపిక,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథను మర్యాదపూర్వకంగా కలిసిన గాంధీ నాయక్

స్టేట్ బ్యూరో, ఆగస్టు 29,( నిజం న్యూస్) హైదరాబాదులో బుద్ధ భవన్ లో ఉన్న హైడ్రా కమిషనర్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం కమిషనర్ ఏవి రంగనాథ్ ని కలిసి అనురాగ్ యూనివర్సిటీ అక్రమాలపై మెమోరండం ఇవ్వడము జరిగినది.సందర్భంగాసేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగాంధీ నాయక్ మాట్లాడుతు, హైడ్రా పరిధిలోని అనురాగ యూనివర్సిటీ వెంకటాపురం గ్రామం, ఘట్కేసర్ మండలం, మేడ్చల్ జిల్లా పరిధిలో సర్వే నెంబర్. 813లో అనురాగ్ యూనివర్సిటీని ఆక్రమణంగా బహుళ అంతస్తుల బిల్డింగులు నిర్మించారు. అలాగే నీలిమ మెడికల్ కాలేజీ, మరియు నీలిమ హాస్పిటల్ లు నిర్మించి చెరువును ఆక్రమించారు. ఈ నిర్మాణలపైవెంటనేప్రభుత్వంచర్యలుతీసుకోవాలని కే. గాంధీ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈ క్రిందిముఖ్య నాయకులు



పాల్గొన్నారు.వి పరశురాం ,రవి నాయక్,గణేష్ నాయక్,వికె రంగారెడ్డి, వెంకన్న, వెంకట్ రెడ్డి, గిరి ,శ్యాం ప్రసాద్ గౌడ్

## నేతకానీల సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందించిన నేతకానికులసంఘం



ఏటూరునాగారం(కన్నాయిగూడెం)ఆగస్ట్29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు ఆధ్వర్యంలో నేతకాని సమస్యలు నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులలో తగిన ప్రాధాన్యత కల్పించాలి,హైదరాబాద్ వేదికగా నేతకాని కులస్తులకు నేతకాని భవన్ ఏర్పాటు చేయాలని, నేతకానీలకు విద్య ,ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలి, నేతకానిలకు సివిల్స్, గ్రూప్స్ లో ఫ్రీ కోచింగ్ ఇచ్చే విధంగా ప్రభుత్వందృష్టికితీసుకువెళ్లాలని, మొదలగు నేతకాని సమస్యలపై ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అలాగే కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు దికొండ కాంతారావు, మంగపేట మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు ,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సునారికాని రాంబాబు, మరియు జనగం సంతోష్ పాల్గొనడం జరిగింది.

## యువత స్వయం ఉపాధి లో రాణించాలి

- కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ జడ్పీటిసి అంబటి వీరభద్రం.



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 29:యువత ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూడకుండా స్వయం ఉపాధి రంగంలో రాణించాలని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం యువతను కోరారు.కురవి మండల కేంద్రము లో షేక్ హబీబ్ అనే యువకుడు స్థాపించిన అయాన్ వెల్డింగ్ షాపును ప్రారంబించిన అనంతరం అంబటి వీరభద్రం మాట్లాడుతూ...యువతి.యువకులు తమకు ఇష్టమైన రంగం లో స్వయం ఉపాధి కల్పించుకోని జీవనోపాధి పొందాలని తెలిపారు.అనంతరం వెల్డింగ్ షాపు నిర్వాహకులు షేక్ అఫ్రీన్ హబీబ్ దంపతులు శాలువాతో అంబటి వీరభద్రం ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కురవి పట్టణ అధ్యక్షులు రాజేందర్,అవిరే మోహన్ రావు,బలగని శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తుకారం నాయక్,దళిత సీనియర్ నాయకులు దైద భద్రయ్య,యూత్ నాయకులు కోర్ని అనిల్.సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిశెట్టి వేణు,జెర్రిపోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**- గ్రామ పెద్దలు, మత పెద్దలు, నాయకులతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించిన తొర్రుర్ డిఎస్పీ సురేష్**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 29 నిజం న్యూస్ ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మిలాద్-ఉన్-నబీ పండగల దృశ్య మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మతపెద్దలు, నాయకులతో తొర్రుర్ డిఎస్పీ సురేష్ శాంతి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్బంగా తొర్రుర్ డిఎస్పీ సురేష్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు మరియు మిలాద్-ఉన్-నబీ పండుగలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. రాబోయే అన్ని పండుగలు ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలొ మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ , ఎస్ఐలు సతీష్ గౌడ్, సంతోష్ , ఝాన్సీ , నగేష్ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట రిపోర్టర్ ఆగష్టు 29(నిజం న్యూస్ )ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ను ప్రారంభించిన మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్నాటి పార్వతమ్మ మరియు జిల్లా, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు అభిమానులు పాల్గొన్నారు

## రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల పూటకొక ప్రకటన వల్ల రైతుల్లో ఆందోళన

**- షరతులు లేకుండా అర్హులైన ప్రతి రైతుకి రుణమాఫీ చేయాలి.- తెలంగాణ రైతు సంఘం బయ్యారం మండలం కమిటీ**



బయ్యారం :ఆగష్టు. 29.(నిజం చెపుతాం)మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని 2015 నుండి ప్రభుత్వం ప్రకటించిన 2023 వరకు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరు మధు మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు మాట్లాడుతూ...సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ పేరుమీద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించింది తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంగా ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. కాగ దశలవారీగా రుణాలు మాఫీ చేస్తూ తుది దశలో పూర్తిస్థాయిలో అర్హత కలిగిన రైతులకు రుణాలు మాఫీ కాలేదని రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు పూటకొక ప్రకటన చేస్తూ రైతులను గందరగోళ పరిస్థితులకు నెట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో అర్హులైన రైతులకు 100లో 60 శాతం మందికి మాత్రమే మాఫీ అయ్యాయని, మిగతా రైతులకు కొత్త కొత్త ఆంక్షలు, నిబంధనలను పెట్టి మాఫీ జరగకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు.రైతాంగంలో కొంతమందికి పట్టాలు కాలేదని అప్పుడున్న పరిస్థితులలో పహాని మీద రుణాలు ఇచ్చారని అలాంటి రుణాలు మాఫీకి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. బ్యాంకులలో రెండు లక్షల కంటే అసలు వడ్డీ కలిపి దాటితే వడ్డీ కడితేనే రుణమాఫీ వర్తిస్తుందని అనడంతో రైతుల్లో ఆందోళన పెరిగిందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో రైతులు తమ రుణాలు మాఫీ అవుతాయో లేదో అని ఆవేదనలో ఉన్నారని ఇందులో రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు అనే షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే క్రొత్త రుణాలు పెట్టుబడి ఖర్చు పెరిగినందున పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ముఖ్య నాయకులు మండల రైతులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దగ్గర వైభవంగా ధ్వజస్తంభం, కలశం, బోడ్రాయిల స్థాపన.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అగష్టు 29 (నిజం న్యూస్)నారాయణపేట పట్టణం అశోక్ నగర్ వీధిలో బుధవారం ఉదయం 11:01 వేద పండితుల మంత్రోచ్చారణ తో బొడ్రాయి స్థాపన మరియు దేవాలయం శిఖరంపై కలశం ఏర్పాటు చేశారు. అనంతరం ధ్వజస్తంభం యంత్రం స్థాపన చేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఈ కార్యాక్రమాన్ని తిలకించేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అశోక్ నగర్ భజరంగ్ ధళ్ సేవా సమితి సభ్యులు భక్తి శ్రద్ధలతో రెండు రోజులు ఈ కార్యక్రమంలో ఆందరు భాగస్వాములై ఈ ధ్వజస్తంభం మరియు కలశం, బొడ్రాయిల స్థాపనకు అశోక్ నగర్ కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేశారు. అలాగే బ్రాహ్మణులు వేద మంత్రోచ్చారణ లతో అశోక్ నగర్ మరియు నారాయణపేట పట్టణం పురవీధులు అంతటా ఈ పూజా కార్యక్రమం శ్రీరామ నామంతో మార్మోగింది. శ్రీపాధ్ కులకర్ణి బృందానికి అశోక్ నగర్ మరియు భజరంగ్ సభ్యులు ప్రత్యేకంగా వారికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమం దిగ్విజయం కావడానికి ప్రతి ఇంటి ఆడపడుచులు పాల్గొనటంతో ఆలయ ప్రాంగణం మహిళలతో కళకళలాడింది. శ్రీ అభయాంజనేయ స్వామి కలశంం, బోడ్రొయిల స్థాపనలో పాల్గొన్న టి.పి.సి.సి. సభ్యుడు.చిట్టెం అభిజిత్ రెడ్డి ::నారాయణపేట పట్టణం అశోక్ నగర్ వీధిలో ఏర్పాటు చేసిన భోడ్రాయి స్థాపనలో టి.పి.సి.సి. సభ్యుడు చిట్టెం అభిజిత్ రెడ్డి పాల్గొని అభయాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేసి స్వామి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ గౌరవాధ్యక్షుడు కుంటిమారి నర్సిములు శాలువా తో సత్కరించారు. ఈయన వెంబడి కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు శివారెడ్డి, గందె చంద్రకాంత్, కోనంగేరి, హన్మంతు, మాజీ మార్కెట్ ఛైర్మన్ బండి వేణుగోపాల్, చిట్టెం మాధవరెడ్డి, సంక్లపూరం మల్లేష్ , ఎక్లాస్ పూర్ ఉషప్ప, మాజీ కౌన్సిలర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కురవిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు..

**- గ్రామ పంచాయతీ అదాయానికి గండి.**
**-నాలా చెల్లించకుండానే వ్యవసాయ భోముల్లో యథేచ్ఛగా నిర్మాణాలు.**
**- లే అవుట్ పై నోరుమీదపని అధికారులు**
**- లక్షలల్లో వసూళ్లు చేస్తున్నట్లు అనుమానం..?**




కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 29:మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ గృహ నిర్మాణ కట్టడాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.ఎటువంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి అంతస్తుల్లో భవన నిర్మాణాలు చేపడుతున్నారు.ఓ వైపు ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు కొరడా ఝులిపిస్తుంటే కురవి పంచాయతీ అధికారుల తీరుతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.కోటిన్నర ఆదాయం ఉన్న కురవి గ్రామపంచాయతీ నిధుల అవకతోకవలపై గత అధికారుల అవినీతిపై కలెక్టర్ కు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.మహ బూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే అక్రమంగా నూతన గృహ నిర్మాణాలు చేపడుతున్న విధానం విస్మయానికి గురిచేస్తుంది.365 జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండానే యాజమానులు అక్రమంగా గృహలు నిర్మిస్తున్నారు.సంబంధిత పంచాయతీ కార్యదర్శి నిబంధనల ప్రకారం యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోకపోవడం వెనుకాల మతలబు ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీంతో గ్రామపంచాయతీ ఆదాయానికి గండి పడే అవకాశం ఉందని,అక్రమ నిర్మాణాలు పూర్తి కావస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పంచాయతీ కార్యదర్శి,జిల్లా స్థాయి అధికార్లకు పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయని అందుకే పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### కురవి జిపి ఆదాయానికి గండి..,

మండల కేంద్రంలోని జాతీయ రహదారి ఇరువైపులా గజానికి రూ.లక్షలల్లో పైగా రేటు ఉంది.దీంతో అక్కడ స్థలాలున్న యజమానులు యాథెచ్చగా వ్యవసాయ భూములు కొనుగోలు చేసి రెవిన్యూ శాఖ నిబంధనల ప్రకారం నాలా చెల్లించాలి,ఆ తదుపరి లే-అవుట్ తీసుకొని గ్రామ పంచాయతీ గ్రీన్ ల్యాండ్ తీయాల్సి ఉంది.రెవిన్యూ,గ్రామ పంచాయతీ అదాయానికి గండి కొట్టి నిబంధనలకు విరుద్ధంగా అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు.సంబంధిత అధికారులు ముడుపులు ముట్టజెప్పడంతో పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పంచాయతీ పరిధిలో జీప్లస్ టూ వరకే అనుమతులు ఇచ్చే అధికారం ఉంటుంది.అంతకు మించి అంతస్తులు నిర్మించాలంటే అనుమతులు తప్పనిసరి.కానీ కొందరు యజమానులు రెండు నుంచి మూడు అంతస్తుల వరకు నిర్మించి టూలెట్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.అంతస్తులు నిర్మించిన యజమానులు వ్యాపార కార్యకలపాలు నిర్వహించుకునేందుకు అద్దెకు ఇస్తున్నారు.మరి కొందరు నివాసం ఉంటున్నారు.కనీసం ఇంటిపన్ను,నల్ల ఇతర పన్నులు ఏవి లేకుండా కురవి జిపి ఆదాయానికి గండికొడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి కోరుతున్నారు.

### రోడ్లపైనే పార్కింగ్..,

కురవి పరిధిలో రోడ్డుకు ఇరువైపులా ప్రైవేట్ మందుల షాపులు,బ్యాంకు,ప్రయివేట్ బ్యాంకు, రెస్టారెంట్లు,షాపింగ్మాల్స్ వెలిశాయి.మరి కొన్ని అక్రమ నిర్మాణం భవనాల్లో వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో వాహనాలను రోడ్లపైనే పార్క్ చేస్తున్నారు.దీంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కురవిలో అక్రమ గృహ నిర్మాణ కుట్టాడాలపై గ్రామ పంచాయతీ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ కాలనీలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంగళ్లపల్లి, ఆగస్ట్ 29, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన పర్వీన బేగంకు రూ.22500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ చోటు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందజేసిన స్థానిక నాయకులు, నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న చోటు, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మాట్లాడిన నేతలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ కి కృతజ్ఞతలు తెలిపిన పర్వీన బేగం కుటుంబ సభ్యులు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాం నరేష్, కొంపెల్లి శ్యామ్, మాజీ వార్డు సభ్యులు దూస మహేందర్, అక్కేలా శ్రీనివాస్, బండారి కిషన్, శ్రీరాం అంబదాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.30, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459044

CHIEF MINISTER'S OFFICE

Lr.No.8717/CMRF-LOC/2024, Dated:28-08-2024

To
The Director,
M/s Nizams Institute of Medical Sciences Punjagutta Hyderabad(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences Punjagutta Hyderabad(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP, dt.:26-08-2024

The Hon'ble Chief Minister desires that the treatment of Sri. B. Bhagath, S/o Sri. B. Devaiah, Hn.4-3, Peddur, Sircilla, Rajanna Sircilla Dist. Pin-505301 to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only).

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
Sri Srinivas Aadi ,
Hon'ble Vemulawada - Govt WHIP
Sri. B. Bhagath,
S/o Sri. B. Devaiah,
Hn.4-3, Peddur, Sircilla, Rajanna Sircilla Dist. Pin-505301

సిరిసిల్ల ఆగస్ట్ 29, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మండలం పెద్దూరు గ్రామానికి చెందిన భగత్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2,50,000/- రూపాయలు మంజూరు చేపించారు.అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ముదిరాజ్ సంఘ సభ్యులు



చందుర్తి ఆగస్టు 29(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలోని గామ లక్ష్మమ్మ అనే మహిళా ఇటీవల అనారోగ్యంతో చనిపోగా,వారి కుటుంబానికి ముదిరాజ్ చందుర్తి మండల సంఘ సభ్యులు సానుభూతి తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గామ లక్ష్మమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు ఐదు లీటర్ల నూనె అందజేసారు.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ చందుర్తి మండలం అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ, మండలం లోని మరణించిన ముదిరాజ్ కులస్తులకు దినవారం రోజున బియ్యం మరియు నూనె అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చందుర్తి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుపాకుల రవి ఉపాధ్యక్షులు జంగిల్ సురేష్,ప్రధాన కార్యదర్శి జీడి వెంకటేశం, సభ్యులు, మటుకం దేవయ్య, తుపాకుల వెంకటి,చక్రాల మల్లయ్య, పిట్టల రాజయ్య,రేగుల నారాయణ,రేగుల వెంకటేశం, జింగిపల్లి కనకయ్య,వంకాయల దేవయ్య,పిట్టల సత్తయ్య, రాజు,బాధల వేణి నర్సయ్య,కోరుట్ల లక్ష్మీరాజం,కోలకాని శ్రీనివాస్, మామిడి రాములు, పిట్టల అమర్ లు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని సవరించాలి

**- రాష్ట్రంలో గృహ జ్యోతి పథకాన్ని అందరికీ వర్తింప జేయాలి:**
**- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టీ. స్కైలాబ్ బాబు:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 29, (నిజం చెపుతాం)2000 సంవత్సరంలో ఆగస్టు 28 వ తేదీన హైదరాబాద్ బషీర్ బాగ్ చౌరస్తాలో విద్యుత్ పోరాటంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తలు విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి లు అమరులై నేటికీ 24 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బుధవారం సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బివైనగర్ లోని కామ్రేడ్, అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ వద్ద వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళు లు, విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ, 2020 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రపంచ బ్యాంకు నిబంధనలకు తలొగ్గి విద్యుత్ ప్రవేటికన్నా కోసం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం ఆధ్వర్యంలో ఇతర వామపక్ష, ఇతర పార్టీల సహకారంతో పెద్ద ఎత్తున చేపట్టిన విద్యుత్ పోరాటంలో భాగంగా హైదరాబాద్ బషీర్బాగ్ చౌరస్తాలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే గతంలో, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నాయ ని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకు వచ్చి రైతులకు, ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలను అవలంబిస్తుందని అదే విధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రకటించిన గృహ జ్యోతి పథకాన్ని కూడా ప్రజలకు పూర్తి స్థాయిలో వర్తింప జేయడం లేదని మండి పడ్డారు. ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎప్పటి కప్పుడు ఉద్యమాలు, పోరాటాలను చేపడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, ఆనాటి విద్యుత్ పోరాట అమర వీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలందరూ చైతన్యమయి రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్, కోడం రమణ, జవ్వాజి విమల, ముక్తి కాంత అశోక్, ఎరవెల్లి నాగరాజు, గురజాల శ్రీధర్, సూరం పద్మ, మల్లారపు ప్రశాంత్, వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్, మంద అనిల్, శ్రీరాముల రమేష్ చంద్ర, నక్క దేవదాస్, కుర్ర రాకేష్, మనోజ్, కళ్యాణ్, ఆదిత్య, కమలాకర్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంగళ్లపల్లి, ఆగస్టు 29, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ళ నరసింగం గౌడ్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన లింగం దేవయ్య కు రూ. 24000, బత్తిని రాజేష్ కు రూ. 35000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన స్థానిక నాయకులు, నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న నాయకులు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ కి కృతజ్ఞతలు తెలిపిన లింగం దేవయ్య, బత్తిని రాజేష్ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, తంగళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు. ప్రతాప రెడ్డి, సుద్దాల కరుణాకర్, మోర లక్ష్మీరాజం, తధితరులు పల్గొన్నారు.షీర్ బాగ్ చౌరస్తాలో విద్యుత్ పోరాటంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తలు విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి లు అమరులై నేటికీ 24 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బుధవారం సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బివైనగర్ లోని కామ్రేడ్, అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ వద్ద వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు, విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ, 2020 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రపంచ బ్యాంకు నిబంధనలకు తలొగ్గి విద్యుత్ ప్రవేటికన్నా కోసం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం ఆధ్వర్యంలో ఇతర వామపక్ష, ఇతర పార్టీల సహకారంతో పెద్ద ఎత్తున చేపట్టిన విద్యుత్ పోరాటంలో భాగంగా హైదరాబాద్ బషీర్బాగ్ చౌరస్తాలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే గతంలో, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నాయ ని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకు వచ్చి రైతులకు, ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలను అవలంబిస్తుందని అదే విధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రకటించిన గృహ జ్యోతి పథకాన్ని కూడా ప్రజలకు పూర్తి స్థాయిలో వర్తింప జేయడం లేదని మండి పడ్డారు. ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎప్పటి కప్పుడు ఉద్యమాలు, పోరాటాలను చేపడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, ఆనాటి విద్యుత్ పోరాట అమర వీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలందరూ చైతన్యమయి రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్, కోడం రమణ, జవ్వాజి విమల, ముక్తి కాంత అశోక్, ఎరవెల్లి నాగరాజు, గురజాల శ్రీధర్, సూరం పద్మ, మల్లారపు ప్రశాంత్, వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్నల్దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్, మంద అనిల్, శ్రీరాముల రమేష్ చంద్ర, నక్క దేవదాస్, కుర్ర రాకేష్, మనోజ్, కళ్యాణ్, ఆదిత్య, కమలాకర్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై హెల్త్ క్యాంపులు అవగాహన కార్యక్రమలు చేపట్టాలి

**- డిఎంహెచ్ఓకి వినతి పత్రం అందజేసిన లంబాడి ఐక్యవేదిక, భీమ్ ఆర్మీ**



సిరిసిల్ల, ఆగస్ట్ 29( నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అనేక గ్రామాలలో డెంగ్యూ , విష జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న వేళ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు మరియు ప్రజలకి వాటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా డిఎంహెచ్ఓ గారికి ,భీమ్ ఆర్మీ లంబాడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ,విష జ్వరాలు వల్ల అనేక గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారికి సరైన వైద్యం అందడం లేదని అన్నారు. అలాంటి వారికోసం ప్రతి గ్రామాల్లో హెల్త్ క్యాంపు నిర్వహించాలని కోరారు.అలాగే సీజనల్ కాలంలో వచ్చే వ్యాధులు విష జ్వరాలు గురించి ప్రజలకి పూర్తి స్థాయి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఈ విష జ్వారాల బారిన పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని ,జిల్లాలోని అనేక ప్రైవేట్ హాస్పిటల్స్ లేని పోని టెస్టులు చేస్తూ వేల రూపాయలు పీజులు వసూలు చేస్తూన్నారని అమాయక ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసి ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారన్నారు.ఈ దోపిడీని అరికట్టాలని ఈలాంటి చర్యలకు పాల్పడుతున్న ప్రైవేట్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గం అధ్యక్షులు మాసం సుమన్ ,బహుజన సేన అద్యక్షులు జింక శ్రీధర్, నగరాజ్, విజయ్ , ప్రణయ్ మధు, మహేష్,తదితరులు పాల్గొన్నారు

# ఉచితంగా ఆయుర్వేద వైద్య శిబిరం




ఇల్లంతకుంట ఆగస్టు 29(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెద్దలింగపూర్ ఆయుర్వేదిక్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పేషెంట్లకు వైద్యులు పరీక్షలు నిర్వహించి,మోకాళ్లు,మెడ తదితర నొప్పులకు ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోన్నారు.ఈ మందుల వాడకం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని డాక్టర్ కల్యాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కేంద్రం ఆధ్వర్యంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వృద్ధాప్య వైద్య శిబిరం కండక్ట్ చేయడం జరిగినది. డాక్టర్ కళ్యాణి మెడికల్ ఆఫీసర్,నీరటి తిరుపతి జిల్లా ప్రోగ్రాం మేనేజర్,అనిల్ ఫార్మసిస్ట్ , శారద యస్.ఎన్.ఓ, పంచాయతీ కార్యదర్శి మొగిలి తిరుపతి,జ్యోతి, ఆశా వర్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా దరఖాస్తులు గడువులోగా పరిష్కరించాలి



**- తహసీల్దార్ కార్యాలయాల ఆకస్మిక తనిఖీలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్:**

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు29, (నిజం చెపుతాం)సిరిసిల్ల, తంగళ్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్స్, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయిందని, ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మీ సేవా ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి తహసీల్దార్లు ఎండీ షరీఫ్ మొహియొద్దీన్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి లోఉన్న చెరువులను పర్యటించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ( నిజాం చెపుతాం ) :- చెరువుల అభివృద్ధి, సుందరీకరణ లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపి చెరువు ను %+నవీజ% మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, మరియు సంబంధిత అధికారులతో కలిసి గోపి చెరువు సుందరీకరణ పర్యటించనలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. గౌరవ మేయర్ని ఘన స్వాగతం పలికిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధం అయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని, గోపినగర్ స్థానిక వాసులకు స్వయంగా ఇంటికి సందర్శించి వారికీ అవగాహన కల్పించారు. అనంతరం నల్లగండ్ల చెరువు ను మేయర్తో పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో సీఐ పాలవెల్లి, ఎస్ఐ రఘు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, శానిటేషన్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు వారి సిబ్బంది, గోపినగర్ వాసులు యాదా గౌడ్, గోపాల్ యాదవ్, సైదులు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల మండలంలో చర్చనీయంగా మారిన సిఐ ల బదిలీలు



మాడ్గుల ఆగస్టు 29 ( నిజం చెపుతాం): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 9 నెలల కాలం గడవకముందే రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా మాడ్గుల పోలీస్ స్టేషన్ లో సిఐల బదిలీలు పై జోరుగా మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక వివరాలలోకి వెళితే తెలంగాణ రాష్ట్రంలోనే వింతగా మారిన మాడ్గుల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన సిఐల బదిలీలు చూస్తే అంతు చిక్కడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో విధులు నిర్వహించిన డి కృష్ణమోహన్ రెండు సంవత్సరాలు ఒకే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి శాసనసభ ఎన్నికల సమయంలో పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మాడ్గుల నుండి హైదరాబాదులోని ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో డిఐగా విధులు నిర్వహిస్తున్న గుండె రాజశేఖర్ గౌడ్ ను మాడ్గుల సిఐగా బదిలీ చేశారు. ఆయన ఐదు నెలలు విధులు నిర్వహించగానే హైదరాబాదులోని స్పెషల్ బ్రాంచ్ కి అటాచ్ చేశారు. అనంతరం కందుకూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ని మాడ్గుల పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టి మూడు నెలలు గడవకముందే భువనగిరి సిసిఎస్ కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాదులోని ఎల్బీనగర్ లో ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహిస్తున్న పల్స నాగరాజు గౌడ్ ను గత 45 రోజుల క్రితం మాడ్గుల సిఐగా బదిలీ చేశారు. 45 రోజులు విధులు నిర్వహించిన పల్స నాగరాజు గౌడు ను అకస్మికంగా హయత్ నగర్ ఎస్ హెచ్ ఓ గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జగదీష్ ను మాడ్గుల సిఐగా బదిలీ చేసినట్టు విశ్వాసనీయ సమాచారం. ఏదేమైనాప్పటికీ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా మాడ్గుల పోలీస్ స్టేషన్ లో సీఐ ల బదిలీల విషయం రాచకొండ కమిషనరేట్ లో చర్చనీయంగా మారినట్టు విశ్వాసనీయ సమాచారం. ఈ బదిలీలు జరిగిన తంతు చూస్తే మండల స్థాయి రాజకీయ నాయకులకు నచ్చక బదిలీలు జరుగుతున్నాయా? ఉన్నత అధికారులే బదిలీలు చేస్తున్నారా? ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ లకు నచ్చక బదిలీలు చేయించుకుంటున్నారా? అని మండలంలోని పలువురు ప్రజలు, పలు పార్టీల రాజకీయ నాయకులు, పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## బస్తీలలో వీధి లైట్లు మరమ్మతులు చేపట్టాలినీ డిప్యూటీ కమిషనర్ ని కోరిన సుధాకర్



గండిపేట్, ఆగస్టు 29 (నిజం చెపుతాం): గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని వారు వీధులలో వెలగని వీధిలైట్లను మరమ్మతులు చేపట్టాలని జిహెచ్ఎంసి సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖని, లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడు గోపిరెడ్డి నాగేందర్ ప్రకాష్ రెడ్డి, జెన్న సుధాకర్ లు వినతి పత్రాన్ని అందించారు. కార్వాన్ నియోజకవర్గ పరిధిలోని లంగర్ హౌస్ డివిజన్ లో వీధిలైట్లు అలంకార ప్రాయంగా ఉన్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టి వీధిలైట్లు వెలిగేటట్టు చూడాలని కోరారు. ప్రతి బస్తీలో గణేష్ మండపాలను ఏర్పాటు చేస్తున్నట్లు అక్కడ చీకటిమయం లేకుండా వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## మంచినీటి పైపులైన్ లో డ్రైనేజీ వాటర్ సరఫరా...



గండిపేట్, ఆగస్టు 29 (నిజం చెపుతాం): మంచినీటి పైప్ లైన్ న్ లో డ్రైనేజీ నీళ్లు కలుస్తుందని దీంతో బస్తీ వాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని వెంటనే మురికి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని గుడిమల్కాపూర్ బిజెపి నాయకుడు దేవర వంశీ జలమండలి జిఎం. సుబ్రహ్మణ్యం ను కోరారు. గత కొన్ని రోజులుగా గుడిమల్కాపూర్ లోని పలు బస్తీలలో మంచినీటి వైపు లైన్ లో మురికి నీరు సరఫరా అవుతుందని వెంటనే మరమ్మతుల పనులు చేపట్టాలని కోరారు. మురికి నీరు సరఫరా కావడంతో బస్తీ వాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నట్లు వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలి



శేరిలింగంపల్లి, 29 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- దేశంలో, రాష్ట్రంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందంజలో ఉండి ప్రతి బూతు నుండి 300 మందికి పైగా సభ్యులుగా నమోదు చేయించాలని కోరిన...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈరోజు మసీదుబండ, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో నియోజకవర్గ ముఖ్య నాయకులు,డివిజన్ నాయకులు ,కమిటీ సభ్యులతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా నియోజకవర్గంలో చేపట్టాలని, లక్ష యాభై వేల మందికి పైగా సభ్యులను నమోదు చేయించాలని సూచించారు,డివిజన్ల వారీగా ఇంచార్జులను , సహ ఇంచార్జులను, డివిజన్ కమిటీలను నియమించడం జరిగిందని, కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు, ఈ నమోదు కార్యక్రమము ద్వారా రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఎక్కువ కార్పొరేషన్ సీట్లు గెలవడానికి, ప్రజలతో తో సత్-సంబంధాలు పెరుగుతాయని సూచిస్తూ నమోదు కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు, ప్రతి డివిజన్ నుండి 15000 పైగా సభ్యత్వలను నమోదు చేయించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తూ ,ప్రతి బూత్ నుండి 300 మందికి పైగా సభ్యులను నమోదు చేయాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు ,సీనియర్ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 520 మంది లబ్ధిదారులకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ఆగస్టు 29. ( నిజాం చెబుతాం):- శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్ పెట్, చందానగర్, భారతి నగర్ పార్ట్ డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 520 మంది లబ్దిదారులకు 5,20,60,320/- ఐదు కోట్ల ఇరవై లక్షల అరవై వేల మూడు వందల ఇరవై రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 520 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, ఆర్ ఐ రాంబాబు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 950 కిలోల ఎండు గంజాయి దహనం





### - సీజ్ చేసిన ఎండు గంజాయి, అల్ప్రోజోలం కాల్చివేత - జిల్లా ఎస్పీ రూపేష్

సంగారెడ్డి ఆగస్టు 29 (నిజం చెపుతాం)ఎన్. డి. పి. ఎస్ యాక్ట్ లోని నియమ, నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన సుమారు 13 కేసుల్లో పట్టుబడి నిల్వ ఉన్న ఆల్ఫాజలం,ఎండుగంజాయి నీ దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. కొందరు అక్రమార్జన లో భాగంగా ఆల్ఫోజలం తయారీ, గంజాయి సాగు చేస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల యువతను చెడు మార్గం వైపు మల్లెలా ప్రోత్సహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడానికి జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. మత్తుకు బానిసలై ఇకపై గంజాయి,మత్తు పదార్థాలు సేవించిన వారిపై సైతం కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 13 కేసుల్లో నింధితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత మూడు కిలోల ఆల్ప్రోజోలం, 950 కిలోల ఎండు గంజాయి ఎన్. డి. పి. ఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతితో కేసు ప్రాపర్టీనీ నిమిత్తం ఎస్. ఎస్. ఎల్ కొరకు శాంపిల్ తీసి మిగతా మొత్తాన్ని జిల్లా డ్రగ్స్ డిస్పోజబుల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు సంగారెడ్డి జిల్లాలోని పాశం మైలారం పారిశ్రామికవాడలోని మెడికేర్ పరిశ్రమలో ఇన్సినీరిఎషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నిబంధనలను పాటిస్తూ దహనం చేశారు. దహనం చేసిన గంజాయి అల్ప్రోజోలం విలువ సుమారు 3.75 కోట్లు ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. జిల్లా డ్రగ్స్ డిస్పోజబుల్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులైన అదనపు ఎస్పిఏ సంజీవరావు, మెడికేర్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి, పటాన్చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి, సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బి రమేష్, పటాన్ చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలునాయక్ లు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీర్వాదం ప్రజలకు పై ఉండాలి



### - మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

మహేశ్వరం, ఆగస్టు 29 నిజం న్యూస్ ప్రతినిధి:గ్రామదేవతల ఆశీర్వాదం,అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని సిరిగిరి పురం గ్రామంలో శ్రీ పోచమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దయాల శీను ఆహ్వానం మేరకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలలో నిర్వహిస్తున్న బోనాల పండుగ ప్రకృతి సాంప్రదాయాలకు ప్రతితగా నిలుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో రాష్ట్ర ప్రజలందరిని చల్లగా చూడాలని అమ్మవార్లను కోరుకున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, పోతర్ల అంబయ్య యాదవ్, మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూ పెన్షన్ స్కీమ్ వద్దు ఓ పీ ఎస్ ముద్దు

### - సిపిఎస్ టిఈ ఏటీఎస్ ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్..



మాడ్గుల ఆగస్టు 29 (నిజం చెపుతాం): కొత్త పెన్షన్ విధానం(ఎన్ పీ ఎస్) రద్దు చేసి పాత పెన్షన్ పద్దతి ని పునరుద్ధరించాలని కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ టీచర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (సిపి ఎస్టిఈఏ టీఎస్) తెలంగాణా రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థించారు. గురువారం నాడు దేశ వ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగులు న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు కోరుతు .. ట్విట్టర్ లో ఉధృతంగా నినదించారు. ఇటీవల కేంద్రం యూపీ ఎస్ పేరిట చేసిన ప్రతిపాదన సైతం ఆమోదయోగ్యం కాదని,పాత పెన్షన్ పద్ధతినే పునరుద్ధరించాలని యావత్ భారతం ముక్త కంఠంతో కోరుకుంటుందని మాచన రఘునందన్ స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కోటి మంది ఉద్యోగులు న్యూ పెన్షన్ స్కీమ్ లో ఉండి ఈ టెన్షన్ స్కీమ్ ఎప్పుడు తొలగుతుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారని వాపోయారు. కాంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల పాలిట యమ గండంలా పరిణమించిందని రఘునందన్ వివరించారు. ఈ విషయంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని ఆయన కోరారు.

## మాడ్గుల మండలంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు



మాడ్గుల ఆగస్టు 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్, నంద్ధపల్లి, అవురుపల్లి,నాగిళ్ళ దొడ్ల పహాడ్ వీటితో పాటు మండలంలోని కొన్ని గ్రామాలలో గురువారం పోచమ్మ బోనాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలోని నాయకుల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు నీటితో అభిషేకం చేసి పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు తండోపతండాలుగా బోనాలతో ఊరేగింపుగా తరలి వెళ్ళి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకొని వర్షాలు సమృద్ధిగా కురిషి పాడి పంటలు పండి కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలని దేవతల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని పార్టీలకతీతంగా నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతిపత్రం



శేరిలింగంపల్లి,ఆగస్టు 29(నిజాం చెపుతాం ):- గచ్చిబౌలి డివిజన్ పరిదిలో గల నేతాజీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్బంగా కాలనీలోని ప్రధాన సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,పొంగి సిసి రోడ్ల పైకి వచ్చి దుర్గంధం వెదజల్లు తుంది,దోమల వలన విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంది,కరెంట్ లోవోల్టేజ్ వల్ల కరెంటు సమస్యలను అధికంగా ఉన్నవి,వీధిలైట్లు లేక కాలనీలో అంత చీకటిగా ఉన్నది పారిశుధ్య కార్మికులు సిబ్బంది కొరత వలన కాలనీలో చెత్త చెదారం పేరుకుపోతుంది,అనేక సమస్యల మీద కాలనీలో ఉన్న సమస్యల పైన కార్పొరేటర్ దృష్టి తీసుకెళ్లడం జరిగింది అని అన్నారు. త్వరలోనే నేతాజీనగర్ లో నేలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాయుడు,మణికంఠ,అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి స్టేడియంలో భారీగా వేడుకలు





శేరిలింగంపల్లి, 29 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి స్టేడియంలో భారీగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,ఎంమ్మెల్సీ వాణి దేవి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,తదితరులు హాజరై జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. అనంతరం హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,తెలంగాణ క్రీడల్లో ముందుడాలన్న లక్ష్యం తో త్వరలో తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ ని స్థాపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు రాష్ట్ర క్రీడల్లో కాకుండా జాతీయ స్థాయిలో కూడా తెలంగాణ క్రీడాకారులు రానించాలని అయన కోరారు. ముఖ్యంగా ఆసియ గేమ్స్,ఒలింపిక్స్ బాగా రాణించాలంటే క్రీడా నైపుణ్యం అవసరమణి దానికి అనుగుణంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ పని చేస్తుందని ఆయన తెలిపారు. సౌత్ కొరియ పర్యటన సమయంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా శిక్షణ పొందిన క్రీడాకారులకు ఒలింపిక్స్ లో 36పతకాలు వచ్చాయని అన్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందని అందులో భాగంగా మహమ్మద్ సిరాజ్,నిక్కత్ జరీన్, ఆకుల శ్రీజ అందరికి ప్రభుత్వం ప్రోత్సహకాలు అందజేస్తుందన్నారు.

## సివిల్ సప్లై అధికారిని కలిసిన రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు



మహేశ్వరం, ఆగస్టు 29 నిజం, న్యూస్ ప్రతినిధి: నూతనంగా పదవీ బాధ్యతలు తీసుకున్న రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి గంప శ్రీనివాస్ గారిని రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పు లిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాను గౌడ్, రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఎండి రఫీక్, మొయినాబాద్ ప్రెసిడెంట్ కొత్త భాస్కర్ రెడ్డి, గండిపేట్ మండల ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డు కౌన్సిలర్'గా ప్రమాణ స్వీకారం చేసిన నరసింహారాజు

**- కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ ర్యాలీ**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి**

జిన్నారం ఆగస్టు 29 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పదో వార్డ్ కౌన్సిలర్'గా నరసింహారాజు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మంగతాయారు కౌన్సిలర్'గా నరసింహారాజు చేత ప్రమాణస్వీకారం చేయించి, అధికారిక సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ నరసింహారాజు'ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి సాయిబాబా ఆలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండాలని అన్నారు. తప్పు దోవ పట్టించే విధంగా స్టే ఇవ్వాలని కోరగా న్యాయస్థానం తోసి పుచ్చిందన్నారు. అనర్హతవేటుకు గురైన బూరం శైలజపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవడం పై సంతోషం వ్యక్తం చేశారు. అంతిమంగా ధర్మమే విజయం సాధించిందని భీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, ఆర్.ఓ నర్సింహులు, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు మహేందర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, రాజ్ గోపాల్,మాజీ ఎంపీటీసీ రాజు,చంద్రారెడ్డి, చక్రపాణి, వెంకటయ్య,తహీర్,రవీందర్ రెడ్డి,రమేష్ రెడ్డి,భాస్కర్,ధర్మ రావు, రాజు,నరేందర్,రవితేజ, మధు, దిగంబర్,యువజన నాయకులు బషీర్, ఇమ్రాన్, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జహీరాబాద్ కు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ మంజూరు చేయడంపై హర్షం..

**- కేంద్ర నిర్ణయంతో వేల కోట్ల పెట్టబడులు**
**- స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**
**- బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



సంగారెడ్డి ఆగస్టు 29 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కు జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్రం ప్రభుత్వం ఇండస్ట్రియల్ స్మార్ట్ మంజూరు చేయడ పట్ల భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు మన ప్రాంతానికి రావడం వరమని ఆమె అభివర్ణించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మీడియాతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదించిన 12 స్మార్ట్ సిటీల్లో జహీరాబాద్ స్థానం కల్పించడం సంతోషకరమన్నారు. దేశ ప్రధానమంత్రి నరేద్రమోదీ కి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ఉన్నచిత్తశుద్ధికి నిదర్శమని ఆమె స్పష్టం చేశారు. వికసిత్ భారత్ లో భాగంగా స్మార్ట్ సిటీకి కేంద్రం ఆమోదం తెలిపారని... దీనిద్వారా రానున్న కాలంలో సుమారు 10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని.. తద్వారా జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. అటొమొబైల్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్, మెషినరీ, మెటల్స్, నాన్-మెటాలిక్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. సుమారు 3 వేల ఎకరాల్లో రూ. 2,500 కోట్ల వ్యయంతో స్మార్ట్ సిటీ ఏర్పాటు అవుతుందని ...తద్వారా రెండు లక్షలకు పైగా మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని పేర్కొన్నారు. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణతోపాటు కర్ణాటకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగంగా ముందడుగు వేయనుందని గోదావరి అంజిరెడ్డి తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్, కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర హెూంశాఖ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



భద్రాచలం ఆగస్టు 29 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.చర్ల మండలం లక్ష్మి కాలనీ కి చెందిన సమ్మయ్య కి ఆరోగ్యం బాగాలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా అక్షరాల ఎనిమిది వేల రూపాయలు (8,000రూ.,లు) చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంబంధితలకు అందజేసారువారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు, పతకం సాధించిన సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు వంశీ




భద్రాచలం ఆగస్టు 29( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వాజేడు మండలం ఇప్పగూడెంకు చెంది దినసరి కూలీగా పనిచేస్తున్న యువకుడిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున ప్రోత్సహించి జాతీయస్థాయిలో గెలుపొంది, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం జిల్లా వాసులకు విధితమే. యూరప్ ఖండంలో మాల్టా దేశంలో జరిగే ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 7 వరకు జరిగే అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనాలంటే ప్రతి క్రీడాకారుడు2,10,000/ రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉండగా నిరుపేద గిరిజన బిడ్డ అయిన మోడెం వంశీ వెళ్లలేక చేతులెత్తేశాడు.ఈ విషయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ దృష్టికి రాగా మోడెం వంశీని ఎలాగైనా భారతదేశం తరుపున అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపాలని కంకణం కట్టుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు,ప్రెసిడెంట్ భోగాల శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి,భద్రాచలం పట్టణంలో మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి విరాళాలు సేకరించి పంపడం జరిగింది. ఆగస్టు 28న మాల్టా దేశంలో జరిగిన 66 కేజీల జూనియర్స్ విభాగంలో బెంచ్ ప్రెస్ 140 కేజీలు, స్క్వాట్స్ 280 కేజీలు, డెడ్ లిఫ్ట్ 242.5 కేజీలు టోటల్ గా 662.5 కేజీల బరువు ఎత్తి బంగారు పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయిలో మాల్టా దేశంలో భారతదేశ త్రివర్ణ పతకాన్ని ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా మోడెం వంశీ ఫోన్ ద్వారా తనకు ఆర్థిక సహాయం అందించిన, ఐటీడీఏ పిఓ రాహుల్ భద్రాచలం ఎమ్మెల్యే,డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు భద్రాచలం డాక్టర్స్ కి, తనకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## చింతా లక్ష్మీ నగర్ నిరుపేదలకు గృహవసతి రక్షణ కల్పించాలి

**- పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన గోదావరి ముంపు బాధితులు,నిరుపేదలు.**



భద్రాచలం ఆగస్టు 29( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడుమండలంపినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణ సాగర్ పంచాయతీ అటవీ ప్రాంతంలో సీతారామ కాలువ సమీపంలో గోదావరి వరద ముంపు బాధితులు నిర్మించుకున్న నిరుపేద గుడిసె వాసులకు గృహవసతి మరియు రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం మణుగూరు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి నిరుపేదల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కలిసి తమ కష్టాలను చెప్పుకోవడంతో పాటు ఒక వినతి పత్రాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి ముంపు బాధితుల మరియు ఇండ్లు లేని నిరుపేదల పోరాట కమిటీ కార్యదర్శి సున్నం భూలక్ష్మి మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలం చెందిన ఇండ్లు లేని నిరుపేదలు గోదావరి ముంపు బాధితులు సుమారు మూడు వందల అరవై మంది పోరాట కమిటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి ఆందోళనలు చేస్తున్నామని గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎన్నికలకు ముందు పాద యాత్ర సందర్భంగా సమస్యను వారి దృష్టి కూడా తీసుకువెళ్లామని అప్పట్లో ఆయన సానుకూలంగా స్పందించారని ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని పేదలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారని. అట్టి హామీతో ఇందిరమ్మ రాజ్యంలో తమకు న్యాయం జరుగుతుందని నమ్మకం తో ఉన్నామని బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ పంచాయతీ అటవీ ప్రాంతంలో సీతారామ సాగర్ కాలువ సమీపంలో నిరుపయోగంగా ఉన్న భూమిలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకున్నామని త్రాగునీరు విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని దోమల తో సహజీవనం చేస్తున్నామని సుమారు పదమూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని చదును చేసుకున్నామని తమ వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకున్నా పోలీసు శాఖ సహకారంతో తమ గుడిసెలు ఖాళీ చేసేందుకు నీటిపారుదల శాఖ మరియు ఫారెస్ట్ అధికారులు సమాయాతం అవటంతో పాటు ప్రయత్నాలు ముమ్మరం చేశారని నిరుపేదలను ఆదుకోవాల్సిన ప్రభుత్వ శాఖ అధికారులు తమపై దాడి చేస్తే తమా గోస ఎవరికి చెప్పుకోవాలని వారు వాపోయారు. తమ ప్రాంత ఎమ్మెల్యేగా తమకు అండగా నిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అయినా సరే తమ సమస్యను పరిష్కరించాలని చింత లక్ష్మీ నగర్ కు గృహవసతి మరియు రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గృహ పోరాట కమిటీ సభ్యులు కోడిమి రాధా, రాపర్తి లక్ష్మి, మరల కృపారాణి, సోడే అచ్చమ్మ, బిల్లా చంద్రకళ, వెంకటమ్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్ జాబితా రూపకల్పనకు పటిష్ట చర్యలు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారధి

**- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల గుర్తింపు**
**- పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి**




భద్రాచలం ఆగస్టు 29 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి హైదరాబాద్ నుండి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్లు డి %శ్రీ%.వేణు గోపాల్, విద్య చందన లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ,జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫోటోతో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలనిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి వారి వివరాలను అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10 మంది రీసోర్స్ పర్సన్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య ,జడ్పీ సీఈవో చంద్రశేఖర రావు, డిపిఓ చంద్రమౌళి, డి.ఎల్.పి సుధీర్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**




భద్రాచలం ఆగస్టు 29( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జులు సోడే రత్తమ్మ, కొమరం సత్యవతి అత్యంత రమనీయంగా ఆఫీసును తీర్చిదిద్ది మంచి భోజనం, స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొనడం జరిగిందిసఖి జాతీయ మహిళా మండలి అంచ లంచె లుగా దినదిన ప్రవర్తమానం చెంది దేశవ్యాప్తంగా విస్తరించడం,అభివృద్ధి చెందడం, దేశవ్యాప్తంగా ఆఫీసులు ఏర్పాటు చేసుకోవడం చాలా శుభ పరిమాణం అని పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గతంలో 40 మంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, బియ్యము,నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగినదిసఖి జాతీయమహిళామండలిఆధ్వర్యంలో విద్యా వైద్య,ఆరోగ్యం ఉపాధి కల్పనా దిశగా ముందుకు తీసుకుపోతామని అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జులు సోడే రత్తమ్మ, కొమరం సత్యవతి పేర్కొన్నారుఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ పూజారి జ్యోతి, నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ కలవ కొలను నాగమణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ బత్తుల మంగాదేవి,ఊటుకూరు సింధు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ షాహిన్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సంధ్య, నేషనల్ కమిటీ సభ్యులు వేముల స్వరూప, బత్తుల సుజాత, శ్రీవల్లి, రమణ, పద్మ, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసమ్ ఈశ్వరమ్మ, చిన్నక్క, జోగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**- భద్రాచలం: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పి.పి.టి.సి. కౌన్సిలర్**




భద్రాచలం ఆగస్టు 29 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యోగ నియామకం కోసం దరహాస్తులు ఆహ్వానిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.పి.టి.సి. సెంటర్లో కాంట్రాక్టు ప్రాదిపదికన ఒక పి.పి.టి.సి. కౌన్సిలర్ పోస్ట్ భర్తీ చేస్తా మన్నారు. డిగ్రీ/పీ.జి యందు సోషియాలజీ ,సైకాలజీ ,సోషల్ వర్క్ అంత్రోపాలజీ ,హ్యూమన్ డెవలప్మెంట్ ,నర్సింగ్ (కౌన్సెలింగ్ లో మూడు సంవత్సరాల అనుభవం) పూర్తిచేసిన వారు అర్హులన్నారు మరియు అర్హత కలిగి హెచ్.ఐ.వి.ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ప్రనిదినాలలో ఏఆర్టీ సెంటర్, రూమ్ నంబరు 39లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.వివరాలకు 9963130775 నెంబర్ ను సంప్రదించాలి అని తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించిన అమ్రిన్ నీ సన్మానించిన పొదెంవీరయ్య




భద్రాచలం ఆగస్టు 29 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం లోని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జవాలిన్ త్రో విభాగం లో బంగారు పతకం సాధించిన భద్రాచలం వాసి అమ్రిన్ ను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పొదెం వీరయ్య సన్మానించడం జరిగింది, మన భద్రాచలం వాసి హైదరాబాదులో జరిగినటువంటి కాంపిటీషన్లో మొదటి స్థానం కైవసం చేసుకుని గోల్డ్ మెడల్ సాధించటం చాలా సంతోషంగా ఉందని ఆ అమ్మాయిని ప్రశంసిస్తూ అదేవిధంగా కాలేజీ ప్రిన్సిపల్ శేషుబాబు మరియు కోచ్ గిరిప్రసాద్లను కూడా ఈ సందర్భంగా అభినందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం మైనారిటీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ మరియు భద్రాచలం పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె అలీమ్ మైనారిటీ సెల్ బాబాజీ, ఉస్మాన్, మస్తాన్, పాషా, మైరుదిన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుని సేవలో తరించిన రాధాకృష్ణ మాష్టారు ధన్యజీవి

**- భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి**



భద్రాచలం ఆగస్టు 29 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్వర్గీయ శేషం రాధాకృష్ణమూర్తి మృతదేవానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు భద్రాచలం శ్రీసీతారామచంద్రుల వారి సేవలో తరించిన రాధాకృష్ణ మాష్టారు ధన్యజీవి అని భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఉద్ఘాటించారుస్వర్గీయ శేషం రాధాకృష్ణమూర్తి భద్రాచల శ్రీరామచంద్రుడి కి మేలు కొలుపులు, సుప్రభాతం, దర్బార్ సేవ, పవళింపు సేవా కార్యక్రమాలు తన 14వ సంవత్సరం నుంచి 70 వ సంవత్సరం వరకు నిర్విరామంగా కొనసాగించారని, భక్త రామదాసు తీసుకొచ్చిన హరిదాసు వ్యవస్థలో వంశపారంపర్యవ్యస్థలోఆఖరివారనీతొమ్మిది పదులు దాటిన స్వర్గీయ శేషం రాధాకృష్ణమూర్తి మాస్టారు మృతి కి చింతిస్తున్నామని వారి పవిత్ర ఆత్మకు శాంతి సద్గతులు ప్రాప్తించాలని డా.బూసి రెడ్డి శంకర్ రెడ్డి ప్రార్థించారు.

## తెలుగు భాష జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు



భద్రాచలం ఆగస్టు 29 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచతెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో తెలుగు శాఖ మరియుక్రీడాశాఖ.ఆధ్వర్యంలోఘనంగానిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ అధ్యక్షతన రెండు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషకు చేసిన సేవలు కొనియాడారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం సహాయచార్యులు డాక్టర్ స్వరూపారాణి మాట్లాడుతూ మాతృభాష తీయనైనది మధురమైనదితెలుగు భాష అతిపెద్ద వర్ణమాల కళ్ల వంటిది,పరాయి భాష కళ్ళజోడు వంటిదని గిడుగు రామ్మూర్తి గారి వ్యవహారికభాషపుట్టుపూర్వోత్తరాలు అన్ని విపులంగా వివరించడం జరిగింది.క్రీడా సహాయ చార్యులు పొట్ల పువ్వు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని మన కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు."నా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నా కర్తవ్యం" అన్న ధ్యాన్ చంద్ మాటల స్ఫూర్తితో విద్యార్థులందరూ క్రీడల్లో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జై మాధవి హిందీ ఆచార్యులు టి అరుణకుమారి పారేల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు శ్రీదేవి దీపిక విమల హారిక లీల సౌమ్య మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ఐశ్వర్యమే ఆరోగ్యం - ఆరోగ్యమే ఐశ్వర్యం



టేకులపల్లి ఆగస్టు 29 (నిజం చెబుతాం న్యూస్): సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బద్దు తండా రామచంద్రుని పేట, జి కొత్త తండా, కోయగూడెం, చింతోని చలక తండా, బేతంపూడి, రాజారాం తండా, వజ్జోని గూడెం గ్రామాలలో ఈరోజు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధుల బారిన పడకుండా వ్యాధులపై అవగాహన పెంచుకొని సాధ్యమైనంతవరకు ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా ఆరోగ్యకరంగా జీవించడంపై ప్రధానంగా ప్రజలు దృష్టి పెట్టాలని ఐశ్వర్యమే ఆరోగ్యం - ఆరోగ్యమే ఐశ్వర్యం అని దీని కొరకు వైద్య ఆరోగ్యశాఖ వారిచ్చే సూచనలు సలహాలను పాటించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణ అధికారి దేవా సూపర్వైజర్లు గుజ్జ విజయ నాగు బండి వెంకటేశ్వర్లు ఇల్లందు డివిజన్ క్షయ వ్యాధి పర్యవేక్షణ అధికారి శంకర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి హారిక, రుక్సానా, చందన, శైలజ, ఏఎన్ఎంలు కమల నాగలక్ష్మి ఎల్లమ్మ రమా కుమారి సుజాత వెంకటరమణ స్రవంతి స్వప్న సుజాత అరుణాదేవి లక్ష్మి అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఏడవ మహా సభలను జయప్రదం చేయండి - పి ఓ డబ్ల్యు పిలుపు



టేకులపల్లి ఆగస్టు 29 (నిజం చెబుతాం న్యూస్): హైదరాబాద్ లో ఆగస్టు-31,సెప్టెంబర్ 1,2 తేదీలలో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు పూసం రుక్కమ్మ అన్నారు.బోడు కొత్తగూడెంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా, సామాజిక,ఆర్థిక, రాజకీయ,సాంస్కృతిక రంగాల్లో స్త్రీ,పురుష సమానత్వం కోసం,శ్రామిక వర్గ మహిళల విముక్తి కోసం పిఓడబ్ల్యు పనిచేస్తుందని అన్నారు.మహిళలు అర్ధరాత్రి సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని మహాత్మా గాంధీ చెప్పిన మాటలు దశాబ్దాలు గడిచిన దేశంలో, రాష్ట్రంలో మహిళలు, బాలికలపై లైంగిక హింస,అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మతోన్మాద బీజేపీ ప్రభుత్వం మణిపూర్లో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళలను నగ్న ప్రదర్శనలు చేశాయని విమర్శించారు. పశ్చిమబెంగాల్ కోల్కత్తాలో మహిళా ట్రైని డాక్టర్ మౌమితను అత్యంత కిరాతకంగా చిత్రహింసలకు గురిచేసి అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని రుక్కమ్మ డిమాండ్ చేశారు.అనేక సమస్యలతో బాధపడుతున్న మహిళలు స్త్రీ,పురుష సమానత్వం కోసం పోరాడుతూనే నవ సమాజ స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో పిఓడబ్ల్యు రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆగస్టు 31న జరుగు భారీ ప్రదర్శన,బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకులు పాయం సుగుణ .గుమ్మడి అనసూయ. పాయం యశోద ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు మాతృభాష దినోత్సవం..




చర్ల ఆగస్టు 29 (నిజం న్యూస్) మండల కేంద్రంలోని శ్రీ వాణి విద్యానికేతన్ గిడుగు వెంకట రామమూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు మాతృభాష . వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు మాతృభాష మాధుర్యాన్ని తెలుగు భాష నైపుణ్యాన్ని. విద్యార్థులు వివిధ నృత్యాలు పాఠశాలలో అక్షర తోరణాలతో అలంకరించారు తెలుగు వెలుగుల తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రసంగించారు విద్యార్థులు తెలుగు పద్యాలు వాటిలోని నీతులు తెలుసుకొని గొప్ప కవుల రచయితలను స్మరిస్తూ కార్యక్రమాలను నిర్వహించారు

# మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ వారి జీవవైవిధ్య అభివృద్ధి మొక్కలు నాటే కార్యక్రమము



భద్రాచలం ఆగస్టు 29 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండల ఐటిసి ఎం ఎస్ కె వారి సహకారంతో మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వారి సంయుక్త జీవ వైవిధ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చెరువు కట్టల మీద పల్లె ప్రకృతి వనాలు క్రీడా ప్రాంగణాలు మొక్కలు నాటే కార్యక్రమం తలపెట్టారు.బూర్గంపాడు మండలం ఇరవండి గ్రామం క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.ఏ డి ఏ తాతరావు మట్లాడుతూ మొక్కలు నాటటం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఏ డి ఏ తాతారావు కోరారు.ఎంపీడీవో మాట్లాడుతూ జమాలారెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని మనం పర్యావరణాన్ని రక్షించాలని మొక్క నాటడం చాలా మంచి కార్యక్రమం జీవవైవిధ్య అభివృద్ధి అనేది జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిసి ఎం ఎస్ కె మేనేజర్ జయప్రకాష్ రామస్వామి గీత ఐ టి సి మేనేజర్ చెంగల్ రావు ఎం పి యు పి ఎస్ హెచ్ఎమ్ మరియు గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు మై రాడ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రాజెక్ట్ కో డైరెక్టర్ అజయ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన మహిళా కాంగ్రెస్

## - మహిళా హక్కు, భద్రతమరియు గౌరవంబిజెపిపాలనలో ప్రశ్నార్థకంగామారింది.తోట దేవి ప్రసన్న నారీ న్యాయ ఆందోళన కార్యక్రమం



భద్రాచలం ఆగస్టు 29 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుఅఖిలభారత మహిళా కాంగ్రెస్ పిలుపు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు సారీ ఆదేశం మేరకు మహిళా శక్తి స్వరూపిణి మరియు ఎరుపు అభ్యుదయానికి చిహ్నం కాబట్టి మహిళా కాంగ్రెస్ ఎరుపు రంగు దుస్తులను ధరించి మహిళా వ్యతిరేక విధానంను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం పై నిరసన కార్యక్రమానికి దిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోమహిళా రిజర్వేషన్ బిల్లునుతక్షణమేఅమలు చేయాలని,మహిళా భద్రత కోసం చట్టాలను సవరించాలి మహిళలకు భద్రతతో పాటు సమానత్వము ఆర్థిక స్వాలంబనము కలిగించాలి అనే డిమాండ్తో నారీ న్యాయ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని మనువాద సిద్ధాంతం మూడుసార్లు గద్దెనెక్కిందని మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసే ఉద్దేశం కనిపిస్తలేదు మహిళ33/ రిజర్వేషన్ అన్ని రంగాల్లో ఏర్పాటు చేయాలి, మహిళ రిజర్వేషన్లు ఓబీసీకి చోటు కల్పించాలి,పెరిగిన ధరలకు అనుకూలంగామహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు పేదింటి మహిళ ఖాతాలో వేయాలి ధర్నా కార్యక్రమం అనంతరం పినపాక నియోజకవర్గం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా మహిళ కార్యదర్శి బోడా దివ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి మణుగూరు మండల అధ్యక్షులు కూరపాటి సౌజన్య, బూర్గంపహాడ్ మండల అధ్యక్షురాలు గోనె రేణుక, కరకగూడెం అశ్వాపురం చందా రత్తమ్మ సమ్మక్క, కనితి పద్మ, భద్రాచలం టౌన్ అధ్యక్షురాలు వసంత రాజ్యలక్ష్మి టౌన్ సెక్రటరీ తుమ్మల రాణి జిల్లా కార్యదర్శి చెక్కం గౌరీ,మహిళలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన.. ఎమ్మెల్యే తెల్లం





చర్ల. దుమ్మగూడెం ఆగస్టు 29 (నిజం న్యూస్ ) దుమ్ముగూడెం మండలం లోని మంగవాయి బాడవ గ్రామానికి చెందిన పోడియం సురేష్ పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాద కారణంగా సర్వం కోల్పోయి కుటుంబం రోడ్డున పడ్డారు ఇబ్బందులు పడుతున్న వారికి రెడ్ క్రాస్ సొసైటి ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా గురువారం నిత్యావసర వస్తువులు ఆర్థిక సహాయం అందజేశారు ఆ కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్మగూడెం ఎస్సై వెంకటప్పయ్య ఎండి నవాబ్, తిప్పిన సిద్దులు, యోగి నారాయణ, వెంకట్ రెడ్డి, మండల నాయకులు కిసాన్ కేత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దరిశి వెంకట సాంబశివరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, కాంగ్రెస్ డివిజన్ సేవల అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి , యువజన నాయకులు కోడి చంటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూజారి సూర్యచందర్రావు, వెంకయ్య చౌదరి కారం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

# బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు



భద్రాచలం ఆగస్టు 29 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:2000 సంవత్సరం ఆగస్టు 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బషీర్బాగ్ వద్ద జరిగిన పోలీస్ కాల్పుల్లో వీర మరణం పొందిన అమరవీరులు సత్తెనపల్లి రామకృష్ణ ,విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ముందుకు తీసుకుపోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు.పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బండారు చంద్రావు కార్యాలయంలో బషీర్బాగ్ అమరవీరుల వర్ధంతి శుభాకాంక్షలు జరిగింది.ముందుగా అమరవీరుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి తమ ప్రాణాలను సైతం అర్పించిన వీరోచిత పోరాటం విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని అన్నారు.నాడు జరిగిన ఆ పోరాట ఫలితమే నీటి వరకు పాలకులు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావడానికిసాహసించలేకపోయారని అన్నారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాయ చూస్తుందని, మోటర్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే విద్యుత్ సవరణ చట్టం వల్ల ప్రజలపై తీవ్రభారాలు మోపబడతాయని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజాపోరాటాలు తప్పవని హెచ్చరించారు.విద్యుత్తు పోరాటంలో అసువులు బాసిన బషీర్బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కారం పుల్లయ్య పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ కమిటీ ప్రమాణస్వీకారం





ఇల్లంతకుంట ఆగస్టు 29(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఐరెడ్డి చైతన్య పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిధి శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మొట్టమొదటి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్,వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి కార్యకర్తకు అవకాశం కల్పించాము.అవకాశం రాని నాయకులు,కార్యకర్తలు ఎవరు కూడా బాధపడవద్దు ఇంకా రాబోయే రోజుల్లో ఇతర నామినేటెడ్ పదవులు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు వస్తాయి.రైతుల సమస్యలపై అవగాహన ఉన్నవారికి నేడు పదవులు కల్పించాము మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమ కోసం పనిచేస్తూ వారికి అందుబాటులో ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎవరు చేయని విధంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశారు.ఇంకా కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు వారికి కూడా తొందర్లనో మాఫీ జరుగుతుందని ఎవరు కూడా ఆధైర్య పడవద్దన్నారు.అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవ రెడ్డి, అధికార ప్రతినిధి పసుల వెంకటి, యువజన విభాగం అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్,మాజీ ఫ్యాక్స్ ఛైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెటింగ్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ ఇండోర్ స్టేడియం నూతన నిర్మాణ పనుల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జారే

## - ముఖ్య అతిథులుగా.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



అశ్వారావుపేట,ఆగష్టు-29,(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో జంగారెడ్డిగూడెం రోడ్డులో గల సాయిబాబా ఆలయం పక్కన ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన. ఇండోర్ మినీ స్టేడియం నూతన నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని. ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ. పూజా కార్యక్రమం చేసి శంకుస్థాపన చేశారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలసి తెలుగు భాషా దినోత్సవం మరియు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్. జయంతిని. పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగ వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి. ఘన నివాళి అర్పించి విద్యార్థులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. సుంకవల్లి వీరభద్రరావు.చిన్నంశెట్టి సత్యనారాయణ.నంద్రు రమేష్. పణి. నవీన్. క్రీడాకారులు, పలు పాఠశాలలకు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మల్లు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు



## - శాంతి నిలయంలో అన్నదానం

బోనకల్, ఆగస్టు 29. నిజం చెపుతాం:తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ,మధిర శాసనసభ్యులు ,పేద ప్రజల ఆశాదీపం.. లిమల్లు భట్టి విక్రమార్క, నందిని కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలనులిశాంతి నిలయం అనాధ ఆశ్రమంలోని మతిస్థిమితంలేని మానసిక వికలాంగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు. మీసేవ, కోటేశ్వరరావు. చేబ్రోలు వెంకటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, ప్రేమ్ కుమార్, జిల్లా నాయకులు బిపి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, జనప్రియ కుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న మల్లు సూర్య విక్రమాదిత్య కి అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అభిమానులకు, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ అల్ఫీ, కృతజ్ఞతలు తెలియజేశారు.

# సరిఅయిన ఆధారాలతో రుణమాఫీ సాధ్యం

## - వ్యవసాయ అధికారి కొండూరు విజయభాస్కర్ రెడ్డి

బోనకల్, ఆగస్టు 29. నిజం చెపుతా%శీ%:రుణమాఫీ కానీ రైతు సోదరులు సరైన పత్రాలు తీసుకొని రైతు వేదిక బోనకల్ తీసుకొని రావాలని ఏ ఈ ఓ ఒక ప్రకటనలో తెలియపరిచారు, రెండు లక్షలు రుణమాఫీ కానీ రైతు సోదరులందరికీ మూడవ లిస్టులో తెలిపినటువంటి, బోనకల్ రెవెన్యూ పరిధిలో గల రైతులందరూ తప్పనిసరిగా తమ యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ రుణమాఫీ గూర్చి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్సు. ధ్రువీకరణ పత్రం తీసుకొని శుక్రవారం ఉదయం 9 గంటలకు రైతువేదికకి రాగలనీ వ్యవసాయ శాఖ, అధికారి కొండూరి విజయభాస్కర్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు

# ఉచితంగా ఆయుర్వేద వైద్య శిబిరం



ఇల్లంతకుంట ఆగస్టు 29(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెద్దలింగపూర్ ఆయుర్వేదిక్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పేషెంట్లకు వైద్యులు పరీక్షలు నిర్వహించి,మోకాళ్ళు,మెడ తదితర నొప్పులకు ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోన్నారు.ఈ మందుల వాడకం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని డాక్టర్ కల్యాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కేంద్రం ఆధ్వర్యంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వృద్ధాప్య వైద్య శిబిరం కండక్ట్ చేయడం జరిగినది. డాక్టర్ కళ్యాణి మెడికల్ ఆఫీసర్,నీరటి తిరుపతి జిల్లా ప్రోగ్రాం మేనేజర్,అనిల్ ఫార్మసిస్ట్ , శారద యస్.ఎన్.ఓ, పంచాయతీ కార్యదర్శి మొగిలి తిరుపతి,జ్యోతి, ఆశా వర్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.